


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 23, డిసెంబర్, 2022 16 పేజీలు


## రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడపకూడదు



పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త: వాహనాలపై నంబర్ లేకుండా నడిపితే వాహన దారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయాల్సి వస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు హెచ్చరించారు. ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను విరుద్ధంగా వాహనం పై ఫాన్సీ రిజిస్ట్రేషన్

16లో..

# తెలంగాణ పాఠశాలలకు... మహార్దశ




2 లో..

**ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద పాఠశాలల ఎంపిక**

**ఒక్కొక్క పాఠశాలకు రూ. 46 లక్షలు మంజూరు**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్: నూతన విద్యావిధానంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై కేంద్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి నాణ్యమైన విద్యను అందించేందుకు కార్పోరేట్ పాఠశాలలను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేందుకు ఒకడుగు ముందుకేసి కేంద్ర ప్రభుత్వం ప్రైమ్ మినిష్టర్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా అనే కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకై నిర్ణయం తీసుకుని నిర్ణయించారు.

## జీసీసీ, సొసైటీ మేనేజర్లతో ఐటీడీఏ పీవో సమీక్షా సమావేశం



2 లో..

ఏటూర్‌నాగారం, పభాతవార్త: స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో జీసీసీ డివిజనల్ మేనేజర్లు మరియు సొసైటీల మేనేజర్లతో ఐటీడీఏ పీవో అంకిత్ (ఐఏఎస్) గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ (ఐఏఎస్) ఐటీడీఏ ప్రాంతాల వారిగా జీసీసీ పెట్రోల్ పంపుల పనితీరుపై సమీక్షించారు. పెట్రోల్ పంపుల్లో వ్యవసాయం లేదా వాణిజ్య విద్యుత్ సరఫరా, నిర్వహణ, అమ్మకాలు మొదలైన వాటి గురించి చర్చించారు. వ్యాపార ప్రయోజనాల కోసం ఎన్‌పీడీసీఎల్ కి దరఖాస్తు చేసుకోవాలని మేనేజర్‌లను ఆదేశించారు. వ్యవసాయ ప్రయోజనం మరియు బ్యాకప్ ప్రయోజనం కోసం జనరేటర్లను ఉంచడం, ప్లెక్సీల ద్వారా ప్రకటనలు చేస్తూ అమ్మకాలు మెరుగుపరుచుకోవడం , యూనీ ఫోల్స్ బిగించడం రోడ్డు పక్కన పంపులపై రాత్రి సమయంలో అలంకరణ చేయడం, సొసైటీల వారిగా జీసీసీ డీఆర్ డిపోల పనితీరు, విక్రయాల కోసం సేకరించే వస్తువులు, డిపోలు తెరిచే సమయాలు తదితర అంశాలపై సమీక్షించారు.

## బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

- బీఆర్ఎస్ కండువా కప్పుకున్న 2వేల మంది కార్మికులు
- పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన తూర్పు ఎమ్మెల్యే

2లో..







## ఇష్టా రాజ్యంగా ఇటుక మాఫియా

- అగ్రికల్చర్ భూమితో కమర్షియల్ బిజినెస్
- వ్యవసాయ బావి నీరు, కరెంట్ వాడకం
- మట్టితో అర్ధ రాత్రుల్లో అక్రమ రవాణా
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 22: ఇటుక వ్యాపారం పేరుతో కోట్లు సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం బొల్లికుంట గ్రామంలో చోటుచేసుకుంది. లీజుకు తీసుకున్న పైడిపల్లి, రంగశాయి పేట గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఇటుక తయారీ కోసం

వివరాలు 2 లో..



# ఇష్టా రాజ్యంగా ఇటుక మాఫియా





(మొదటి పేజీ తరువాయి..)

అదే గ్రామానికి చెందిన భూ యజమాని సర్వే నెంబర్ 521, సంబంధిత సర్వేనెంబర్లో ఉన్న దాదాపు 10 ఎకరాల భూమిని ఇటుక తయారీదారులకు ఇచ్చి లక్షలు సంపాదిస్తూ కొత్త రకం దోపిడికి తెర లేపారు. చుట్టు గ్రామాలైన పెద్దాపురం, ఏనుగల్లు గ్రామాలనుండి రాత్రి పూట మట్టిని తీసుకువచ్చి చుట్టుపక్కల గ్రామాల్లో డంపింగ్ చేస్తూ అర్ధరాత్రుల్లో ఇటుక తయారీకి తరలిస్తూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు.

### తలనొప్పిగా మారిన మట్టి తరలింపు:

వేరే గ్రామాల నుండి గుట్టు చప్పుడు కాకుండ ఇసుక మాఫియా వ్యవహరిస్తూ మట్టిని తెచ్చి ఇటుక తయారీ ఉన్న ప్రాంతానికి చుట్టు ప్రక్కల గ్రామలలో డంపింగ్ చేసి ఇటుక తయారీ చోటుకి ఇటుక కావాల్సినంత మటింటని తీసుకురావడానికి రాత్రి సమయంలో పెద్ద పెద్ద వాహనాలు వాడడం వల్ల గాడ నిద్రలో ఉన్న గ్రామస్తులకు ఈ శబ్దం తో రాత్రి పూట ప్రయాణం చేసే వారికి తలనొప్పిగా మారుతున్నారు. రాత్రి వేలలో జరగరాని ప్రమాదం జరుగుతే బాధ్యులు ఎవరు అనే విషయాన్ని సంబంధిత అధికారులను గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

### అగ్రికల్చర్ భూమిని కమర్షియల్ బిజినెస్ కు వాడచ్చా :

అగ్రాకల్చర్ పట్ట భూమిని కమర్షియల్ ల్యాండ్ గా లీజుకు ఇవ్వచ్చా వ్యవసాయానికి వాడే బావి నీరు ప్రభుత్వం అందిస్తున్న కరెంట్‌ను కమర్షియల్ బిజినెస్‌కు వాడచ్చా గతంలో ఒక వ్యక్తికి సర్వే నెంబర్ 521 లో కొంత భూమిని లీజుకు ఇచ్చి 20 లక్షల పైగ మోసం చేసిన ఘనుడు మళ్లి అదే సర్వే నంబర్ లో మొత్తం భూమిని లక్షల రూపాయలకు భూమిని లీజుకు ఇచ్చిన వ్యక్తిది ఎంత వరకు కరెక్టు వ్యవసాయ భూమిని ప్రభుత్వం అందిస్తున్న కరెంట్, వ్యవసాయ బావి నీరును కమర్షియల్ బిజినెస్ కు వాడుతున్న వారి పై లీజుకు ఇచ్చిన వ్యక్తి పై చర్యలు ఏవి.

### అధికారుల కనుసన్నుల్లో దోపిడి:

ఇటుక తయారీకి ఇండస్ట్రియల్ లైసన్ ఉందా ఏజెన్సీ ప్రాంతాల నుండి వస్తున్న బొగ్గుకు, చుట్టు ప్రక్కల గ్రామాలనుండి తెస్తున్న మట్టికి మైనింగ్ వారి లైసెన్సు ఉందా ఒరిస్సా నుండి వచ్చిన లేబర్ లకు అనుమతి ఉందా ఇసుక మాఫియా యొక్క తీరు కోట్ల రూపాయల ధనార్జన ధేయ్యంగా సాగుతున్న ఇటుక మట్టి దంద ఎంత వరకు కరెక్టు అనే కోణంలో మరి ఎవరి అండ దండలతో తతంగం నడుస్తుందో సంబంధింత మైనింగ్ రెవెన్యూశాఖ అధికారులు తెలవాలని ఇటుక వ్యవహారాన్ని చూస్తున్న చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అంటున్నారు. చుట్టు పది పదిహేను కిల్లోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల నుండి మట్టిని తోడి తీసుకువస్తున్న లారీలు సంబంధింత అధికారులకు తెలువదా లేక కను సన్నుల్లో నడుస్తుందనే కోణం ఆలోచిస్తే అధికారుల తీరు హస్యాస్పదంగా ఉందని అంటున్నారు. నగర వాసులు ఇప్పటికైన సంబంధింత అధికారులు ఉడుత భక్తి లాగ చూసి వెళ్లకుండ వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

**పోచమ్మమైదాన్ , ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో 2000 మంది కార్మికులు గురువారం బీఆర్ఎస్‌కేవీలో చేరారు. బీఆర్ఎస్ కేవీ జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్ అధ్యక్షతన ఓ ప్రైవేట్‌హాల్‌లో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో గ్రేటర్ వరంగల్‌కు చెందిన మార్బుల్ పాలిష్ మేస్త్రీలు, కార్మికుల, గ్రానైట్ స్టోన్స్ టైల్స్ పాలిష్ మిషన్ ఫ్లోరింగ్ వర్కర్స్ యూనియన్ల వారి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 52 రకాల భవన నిర్మాణ కార్మికుల కోసం సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని లేబర్ కార్డు ద్వారా ప్రమాద భీమా సౌకర్యం కల్పించబడుతుందని అన్నారు.

తాను కార్మికుడి బిడ్డనే అని కార్మిక సోదరులను కంటికి రెప్పలా కాపడుకుంటా సోదరిడిలా అందుబాటులో ఉంటానని అన్నారు. వృత్తిరీత్యా నా తండ్రి కూడ లారీ డ్రైవర్ అని ఓ ప్రమాదంలో చనిపోవడంతో తమ కుటుంబం చాలా ఇబ్బందులు పడిందని గుర్తుచేసుకున్నారు. అయితే అప్పుడు తమకు చిన్న సహాయమే అందిందని, ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం రూ. 5లక్షలు సహాయం చేస్తూ కార్మికుని ఇంటికి అండగా నిలిచారని, అలాగే అంగవైకల్యం అయితే 3 వేల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఇంటి పెద్ద మరణిస్తే వివిధ పనుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నందున మార్బుల్, టైల్స్ కార్మికులకు స్వంతంగా లేబర్ కార్డు, సభ్యత్వాలు చేర్పించి వారికి అండగా ఉంటానని, వరంగల్‌లో అన్ని రకాల కార్మికులను ఐక్యం చేసి కార్మిక శక్తిగా మారుస్తానని అన్నారు. అనంతరం బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో మర్రి శ్రీనివాస్ కార్మికుల హక్కులపై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి లేబర్ ఆఫీసర్‌లు ప్రసాద్, శ్రీధర్ బాబు, వినోద్ కుమార్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షులు బోగి సురేష్ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ జిల్లా నాయకులు దుబ్బ శ్రీనివాస్, మార్బుల్ టైల్స్ మేస్త్రీల యూనియన్ నాయకులు మహమ్మద్, జన్ను నరేష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి హై స్కూల్‌లో గణితదినోత్సవ వేడుకలు

**నడికూడ, ప్రభాతవార్త:**

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నడికూడ మండలంలోని రాయపర్తి హై స్కూల్‌లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గణిత రంగోలి, గణిత క్విజ్, వ్యాస రచనా పోటీలు, గణిత పాటలు ఉపన్యాసాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు భహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాద్యాయుడు శ్రీదర్, కళ్యాణి, పాఠశాత ఇంచార్జ్ ప్రధానోపాద్యాయుడు కె వెంకట్రాజమ్ అశోక్, రమేష్, రాజేందర్, రాంబాబు పాల్గొన్నారు.



## బాధితల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 22:**

హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 1 వడివిజన్ పరిధిలోని పలివేల్పులలో అనారోగ్యంతో కాలం చేసిన దేవరకొండ ఉప్పలమ్మ, కుంట ఐలమ్మ ల కుటుంబాలను వర్ధన్నపేట బిజెపి మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ పాల్గొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్దానిక డివిజన్ బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## రిజిస్ట్రేషన్ నంబర్ లేకుండా వాహనం నడపకూడదు

(మొదటి పేజీ తరువాయి..)

నంబర్ ప్లేట్లు ఏర్పాటు, ఉద్యేపూర్వంగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్ మూర్పు చేసిన, నంబర్ల పై స్టిక్కర్లుగాని, నంబర్ ప్లేట్ కనిపించకుండా మాస్కులను తగిలించిన, నంబర్ ప్లేటును వంచినా వాహనదారుల పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని తెలిపారు. వాహనాదారులు తమ వాహనాలకు రవాణాశాఖ రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయించిన కూడా వాహనదారులు తమ వాహనాల పై రిజిస్ట్రేషన్ నంబర్ను ఏర్పాటు చేసుకోకుండా వాహనం నడిపిన అలాంటి వాహనదారులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

**(మొదటి పేజీ తరువాయి..)**

బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేసేందుకు ఆధునిక విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుని పథకాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కల్పించేందుకు అన్ని సౌకర్యాలను కల్పించి కార్పోరేట్ తరహాలో తీర్చిదిద్దేందుకు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. డిస్ట్రిక్ట ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడు య్కేషన్ ప్రోగ్రాం(యుడైస్) ఆధారంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసింది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 14,597 పాఠశాలలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసి ఒక్కొక్క పాఠశాలకు ప్రతి సంవత్సరం రూ. 46 లక్షలు అభివృద్ధికి ఖర్చు చేసేలా నిధులు మంజూరు చేసింది. ఎంపిక చేసిన పాఠశాలల అభివృద్ధికి ప్రాజెక్టును రూపొందించి రూ. 27360 కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ క్రమంలో ఎంతో మంది విద్యార్థులు లబ్ది పొందే అవకాశం కలిగింది. 2022-23 విద్యా సంవత్సరం నుండి 2026-27 విద్యా సంవత్సరం వరకు ఐదు విద్యా సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాఠశాలలను అభివృద్ధిపర్చనున్నారు. యుడైస్ వివరాల ఆధారంగా పాఠశాలలను పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద ఎంపిక చేసిన నేపథ్యంలో వివరాలను జిల్లా స్థాయి కమిటీ పరిశీలన చేస్తుంది. ఆయా పాఠశాలలో సదుపాయాలను గుర్తించి ఆన్‌లైన్‌లో ప్రొఫార్మాలను నింపి పంపేలా చర్యలు చేపట్టింది. అధికారులు సదరు పనుల్లో ఉన్నారు. స్వంత భవనం, విద్యార్థుల సంఖ్య, తాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యం, సరిపడా ఉపాధ్యాయులు, గ్రంథాలయం, వివాదాలకు తావు లేని పాఠశాలలను మొదటి విడతలో గుర్తించారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో ఎన్నో సౌకర్యాలు సమకూరనున్నాయి. క్రీడలకు ప్రోత్సాహం, కంప్యూటర్ విద్య, వృత్తి విద్యా కోర్సులు, సోలార్ విద్యుత్, స్వచ్ఛమైన నీరు అందించడం, డిజిటల్ గ్రంథాలయం ఏర్పాటు చేయడం, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక దృష్టిసారించడం తదితర సౌకర్యాలు సమకూరనున్నాయి. ఈ క్రమంలోనే సంవత్సరానికి ఒక్కొక్క పాఠశాలకు రూ. 46 లక్షలు మంజూరు చేసింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెంది అగ్రభాగాన నిలవనున్నాయి. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా పాఠశాలల అభివృద్ధిలో భాగంగా మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి మొదటి విడతగా ఎంపికైన పాఠశాలల అభివృద్ధికి గాను నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. పథకం అమలు జరుగుతుంది. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం తోడు కావడంతో పాఠశాలలు మరింత అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందనుంది. ఈ పథకం ప్రవేశపెట్టడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘణంగా జాతీయ గణిత దానోత్సవం

**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 22:**

మండలములోని ప్రభుత్వ పాఠశాలలు జెడ్పిహెచెస్ వేలేరు, ఎర్రబెల్లి, పీచర, మల్లికుదుర్ల కన్నారంతో పాటు పలు ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో డిసెంబర్ 22 శ్రీనివాస్ రామానుజన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని అతని ఫోటోకి పూలమాల సమర్పించి జాతీమ గణిత దినోత్సవం ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచెస్ వేలేరు హెచ్.ఎం.నాగకుమారి అద్యక్షుతన గణిత శాస్త్ర ఉపాద్యాయులు జరుపుల స్వరూప జెడ్పిహెచెస్ ఎర్రబెల్లి లో హెచ్.ఎం.మిధవి అధ్యక్షతన గణిత శాస్త్ర ఉపాధ్యాయులు అనంతుల శ్రీనివాస్ నల్లపు సునీతలు విద్యార్దులకు గణిత శాస్త్రంలో క్విజ్ మ్యాథ్‌మెటిక్స్ మేళా రంగోళి పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేసి గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. జెడ్పీహెచెస్ వేలేరు లో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్దులు సిఆర్పి మొగాలిచెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కారు, ఆటో ఢీ ఐదుగురికి తీవ్ర గాయాలు

**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు కారు, ఆటో ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధి లోని జమాండ్లపల్లి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం నుండి గూడూరు మండలం ఊట్లమట్టెవాడ గ్రామానికి ఐదుగురి ప్రయాణీకులతో ఆటో వెళుతుండగా గూడూరు మండల కేంద్రం నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి కారు వస్తున్న క్రమంలో జమాండ్లపల్లి బస్టాండ్ సమీపాన ఢీకొనడంతో ఆటోలో ఉన్న ఐదు గురికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఒక ప్రయాణీకురాలికి బలమైన గాయాలు కావడంతో వెంటనే 108 ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న రూరల్ ఎస్సై అరుణ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. దీంతో గాయాలైన కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# పౌష్టికాహారంతోనే నూరేళ్ల జీవితం

**- మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి పూల నర్మద**

**మరిపెడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు నూరేళ్ళు ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడపవచ్చని మహబూబాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి పూల నర్మద అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో హౌసింగ్ బోర్డు అంగన్వాడీ కేంద్రంలో సిడిపివో శిరీష ఆధ్వర్యంలో గర్భిణీలకు,



బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు ప్రదర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించి వ్యాధులను దూరం చేసుకోవాలన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హిమబిందు, అంగన్వాడీ టీచర్లు కారంపొడి శ్రీమతి, ఉమారాణి, శ్రీలత, పాల్గొన్నారు.

# గణిత శ్త్రాస పితామహుడు శ్రీనివాస రామానుజన్

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోన ఏకశిల ఏంజెల్స్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి విద్యార్థులను పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి, గణిత ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని ఆయన చేసిన నూతన ఆవిష్కరణలను కొనియాడుతూ విద్యార్థులంతా గణితం మీద మక్కువను పెంచుకొని, సాంకేతికంగా అభివృద్ధి




ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకిరాములు, కృష్ణమాచార్య, దేవయ్య, ఉపేందర్; ఉష, ఆసియా, శ్రీలేఖ, ఇంచార్జిలు మయూరి, ఐస్లీన్, సర్వేశ్వర్, శ్యాంసుందర్ రెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# రైటప్: గణిత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**జటిలమైన సమస్యల పరిష్కారానికి గణితమే మార్గం**



**మరిపెడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** నేటి పోటీ ప్రపంచంలో అనేక సమస్యల పరిష్కారానికి గణితమే సులభమైన మార్గమని పేళ్ల శ్రీనివాస్, బి. శ్రీనివాస్‌రావులు అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, సీతారాంపురం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 135 జయంతి వేడుకలను గణంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులకు గణితంలో పాటలు, ప్రసంగాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలో గణితం ప్రాముఖ్యతపై విద్యార్థులు మక్కువ చూపి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాంమోహన్, వెంకటేశ్వర్లు, ఫిరోజ్, వీరాస్వామి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్‌లను విధుల్లోకి తీసుకోవాలి

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం**



**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త** ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో వివిధ కారణాల రిత్యా సస్పెండ్ అయిన ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్(బీఆర్ఎస్‌కెవి అనుబంధ సంఘం) కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి విధుల్లోకి తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు నాయకులు వి.రాజు, ఎం.రమేష్, జి.సత్యనారాయణ, మోహన్, సురేష్, మధు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవ మహాసభ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్



**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తెలంగాణ యాదవ మహాసభ జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని అమనగల్ గ్రామానికి చెందిన నూకల శ్రీకాంత్ యాదవ్‌ను ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందచేశారు. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలో సంఘం బలోపేతానికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు వెంకన్న, దిలీప్, కార్తీక్, నరేష్, అఖిల్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలి



**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న ప్రతిభ గలిగిన విద్యా ర్థులను ఎల్లప్పుడూ ప్రోత్స హించాలని మండలంలోని లింగాపురం గ్రా సర్పంచ్ తప్పట రమేష్ అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆజ్మీర దీపిక, మూగల చరణ్‌లు తెలంగాణ గణిత ఫోరం పోటీ పరీక్షల్లో పాల్గొని రాష్ట్ర, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు విద్యార్థులను గురువారం సన్మానించి సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఆయన మట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం జయశ్రీ, ఉపాధ్యాయులు ఇంద్ర కరణాకర్ రెడ్డి, రాజ సులోచన, పరమేశ్వర్, రమణయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

# ఏటుకూరి ఆధ్వర్యంలో జూబ్లీ వేడుకలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త** మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామానికి చెందిన ఏటుకూరి రఫెల్ ఏసుప్రభు సేవలో ఫాదర్‌గా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏటుకూరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఫాదర్ రఫెల్‌కి శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. దేవుని సేవ కోసం ఫాదర్‌గా రఫెల్ అందించిన సేవలను వారు కొనియాడారు. ప్రభు సేవకుడిగా అనేక సేవా కార్యక్రమాలను సైతం రఫెల్ చేశాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటుకూరి కుటుంబ సభ్యులు బాలజోజి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏటుకూరి జయరాజ్, ప్రవీణ్, కస్పరాజ్, తామసయ్య, దేవదానయ్య, ఇతర కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# సింగరేణిడే వేడుకలకు సర్వం సిద్ధం

- ముస్తాబైన భద్రాద్రి స్టేడియం
- ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు
- పలు సాంస్కృతిక కార్యక్రమాలు
- మణుగూరు ఏరియా జీఎం

జి.వెంకటేశ్వరరెడ్డి




మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22:

మణుగూరు ఏరియా పీవీకాలనీ భద్రాద్రి స్టేడియం నందు శుక్రవారం నిర్వహించే సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏరియా అధికారులు సర్వం సిద్ధం చేశారు. భద్రాద్రి స్టేడియాన్ని సుందరంగా ముస్తాబుచేశారు. ప్రత్యేకంగా టెక్నికల్ ఫుడ్‌కోర్టులు, ప్రైవేటు స్టాల్స్ మొత్తం 55 స్టాల్స్ ఏర్పాటుచేశారు. భద్రాద్రి స్టేడియం మధ్యన ప్రత్యేకంగా విద్యుత్‌లైట్లు పెట్టారు. స్టేడియంకు అక్కడక్కడా చలిమంటలు కూడా ఏర్పాటుచేశారు. మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి ఉదయం 9:10 గంటలకు సింగరేణి జెండాను ఎగురవేసి సింగరేణి సంస్థ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ప్రారంభించనున్నారు. సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. అనంరతం దీపాలంకరణ, టగ్గాఫ్‌వార్, రన్నింగ్, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో ఏరియా అధికారులు దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22:



ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గురువారం మణుగూరు పోలీస్‌స్టేషన్ నిర్మాణపనులను పరిశీలించారు. జరుగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పోలీస్‌వ్యవస్థను అత్యాధునిక హంగులతో అభివృద్ధిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోలీస్‌వ్యవస్థను పటిష్టం చేసి రాష్ట్రంలో శాంతి నెలకొల్పి దేశానికి ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా రాష్ప్రప్రభుత్వం వేలకోట్ల నిధులు వెచ్చించి పోలీస్‌స్టేషన్లను ఆధునీకరిస్తుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీఆర్‌ఎస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## విద్యకు దూరం చేయడం సరికాదు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలో పనిచేస్తున్న గిరిజన ఉపాధ్యాయులు ఉన్నత విధ్యాభ్యాసం పొందుటకు నిరభ్యంతర పత్రముల కొరకు ప్రతిపాదనలు సమర్పించగా గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు, ప్రాజెక్టు అధికారి భద్రాచలం నేటికి నిరభ్యంతర పత్రాలను జారీ చేయకపోవడం ఆదివాసీ, గిరిజన ఉపాధ్యాయులను ఉన్నత విద్యకు దూరం చేయడమేనని వారి భవిష్యత్తు పదోన్నతుల అవకావాలను కాలరాయడమేనని తెలంగాణ ప్రొగెసివ్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు మునిగడప రామాచారిలు అన్నారు. ఒకవారంలో సదరు బీఈడీ, బీపీఈడీ కళాశాలల ప్రత్యక్ష తరగతులు ప్రారంభమవుతాయని, కొంత ఫీజు చెల్లించి, ఒరిజినల్ సర్టిఫికేట్లు కళాశాలల యాజమాన్యాలకు ఆధీన పరిచిన ఉపాధ్యాయులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా అధికారులు నిరభ్యంతర ప్రతాలను జారీ చేయాలని కోరారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాసరామానుజన్ జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మ్యాథమటిక్స్ డేను పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వై.మల్లికార్జునరావు, శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ .. శ్రీనివాసరామానుజన్ సాధించిన గొప్పతనం, ఆయన కనుగొన్న సిద్దాంతాల గురించి, సంపాదించిన ఖ్యాతి గురించి విద్యార్థులకు తెలియజేశారు. చిన్నతనంలోనే మ్యాథ్స్ పట్ల మక్కువ చూపించిన శ్రీనివాసరామానుజన్‌ను అందరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

-కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో

శ్రీనివాసన్ రామానుజన్ జయంతిని కే.రేగుబల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవం సందర్భంగా డిశంబర్ 1 నుండి 22వ తేదీ వరకు గణిత గుర్తులను ఉపయోగిస్తూ విద్యార్థులను నియమించడం జరిగిందని పాఠశాల హెచ్ఎం డి.నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, డిబేట్, వ్యాసరచన, రంగోలి పోటీలను నిర్వహించారు. నిత్య జీవితంలో గణితం యొక్క ఉపయోగాలు ప్రతిరోజు విద్యార్థులకు తెలియజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర బృందం టి.విజయ, కే.శ్రీదేవీ, కే.శ్యాంలాల్, కే.శశిప్పిత, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నత్తనడకన నడుస్తున్న మన ఊరు .. మన బడి పనులు

చర్ల, ప్రభాతవార్త :




చర్ల మండలంలోని మన ఊరు మన బడి కార్యాచరణకు సంబంధించిన 23 పాఠశాలలో పలు పాఠశాలను పీడీఎస్‌యూ బృందం గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ చర్ల మండల నాయకులు మునిగల శివప్రశాంత్ మాట్లాడుతూ .. మండలంలోని 23 పాఠశాలలకు మన ఊరు మన బడి కింద నిదులు సుమారు రూ.3కోట్ల 15 లక్షల మంజూరయ్యాయని, ఈ డబ్బుని పాఠశాల చైర్మన్ తీర్మాణంతో కాంట్రాక్టర్‌లకు అభివృద్ధి పనులు అప్పగించారని, పాఠశాలలో మేజర్‌గా 23 పాఠశాలలోని కరెంటు, నీటి సమస్య, ఇతర పాఠశాలకు సంబంధించిన మైనర్ పనులు పరిష్కరించడానికి మాత్రమే డబ్బులు కేటాయించారని అన్నారు. చర్ల హై స్కూల్ రూ.52లక్షలు మంజూరైన కాంపౌండ్ వాల్ లేకపోవడం దారుణమని, కాంట్రాక్టర్‌లు కమిషన్ కోసం కాకుండా పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు బాలు, వంశీ, పవన్, అబిషేక్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

పినపాక, ప్రభాతవార్త :



గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని మండలం పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం ఎక్స్‌రోడ్డులో గల భాష ఎక్సెలెంట్ హై స్కూల్‌లో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు క్విజ్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థిని మారంరెడ్డి సవితరెడ్డి పైథాగారస్ సిద్ధాంతం, యురాల్స్‌లా, త్రిజ్ఞామాట్రికల్స్, పాస్కల్ త్రిభుజం గురించి తోటి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రిన్సిపల్ సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎం.డీ.ఖాదర్, ఎం.డీ.యాకూబ్, షరీఫ్, ముక్కు వెంకట నర్సారెడ్డి బండారు నరేంద్ర, పిన్సిపల్ అంకం సురేష్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రత కారణాల పేరుతో చిరువ్యాపారస్తులను ఇబ్బందులకు గురిచేయొద్దు

-ఆర్డీవోను కోరిన ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఈ నెల 28న భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనార్థం భద్రాచలం విచ్చేయుచున్న సందర్భంగా రామాలయ పరిసర ప్రాంతాలలో ఎన్నో ఏళ్ళుగా ఉన్నటువంటి చిరువ్యాపారస్తుల యొక్క షాపులను, రాష్ట్రపతి ద్రౌపతిముర్ము కాన్వాయ్‌కు భద్రత కారణాల పేరుతో గ్రామపంచాయతీ ఈవో, స్థానిక తహసిల్దార్, పోలీసులు షాపులను తొలగిస్తున్న విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేరుకున్నారు. అక్కడ ఉన్న వ్యాపారస్తులతో మాట్లాడి ఈ విషయంపై మీరు కలత చెందావద్దని నచ్చజెప్పి వారిని తీసుకుని



భద్రాచలం ఆర్డివో దగ్గరకు తీసుకుని వెళ్లి ఆర్డీవోతో చిరు వ్యాపారస్తులు యొక్క బాధలను వివరిస్తూ, గత మూడేళ్ళుగా కరోనా వల్ల భద్రాచలంలోని వ్యాపారస్తులు యొక్క పరిస్థితులు బాగోలేవని, వరదల సమయంలో కూడా వీరి దుకాణాలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్నాయని, వివిధ కారణాలతో వ్యాపారస్తుందరూ అప్పుల ఊబిలో మునిగిపోయారని, పాత అప్పులను తీర్చుకుందామని దుకాణాలను ఏర్పాటు చేసిన వారి ఆశపై నీళ్ళు చల్లే విధంగా భద్రత కారణాల పేరుతో దుకాణాలను తొలగించడం మంచి పద్దతి కాదని ఆర్డీవోకు వివరించారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఆర్డీవో సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరేలా రవికుమారన, గ్రంథాలయ మాజీ చైర్మన్ బోగాల శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన కీర్తిరెడ్డి

**శాయంపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త :** మండలంలోని తహసీల్దార్‌కు కిసాన్‌మోర్చ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాల పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందు పట్ల కీర్తిరెడ్డి గురువారం తహసీల్దార్ చల్లమల రాజుకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు పసల్‌బీమా యోజన పథకాన్ని అమలుచేయాలని, లక్షరూపాయ రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, ధరణి పోర్టల్ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు పుల్యాల రవీందర్‌రెడ్డి, కిసాన మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రబారి పెద్ది మహేందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు గడ్డం రమేష్, జిల్లా కిసాన్‌మోర్చ ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు, జిల్లా సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి తాటికొండ రవి, కిరణ్, మనం దేవరాజు, ఓబీసీ జిల్లా కార్యదర్శి ఉప్పురాజు, చేనేత సెల్ కన్వీనర్ మామిడి సుదర్శన్,



మండల ఉపాధ్యక్షులుమురళి, సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి విజ య్, బూత్ అద్యక్షులు నవీన్, చంద్రమౌళి, కోమటిశేఖర్, నారా యణ, చంద్ర మౌళి, రాకేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఆదర్శలో ఆకట్టుకున్న మ్యాథ్స్ ఫేయిర్



**కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త** మండలకేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన మ్యాథ్స్ ఫేయిర్ ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రదర్శించిన పలు గణితశాస్త్ర ఎగ్జిబిట్‌లు, నూతన ఆవిష్కరణలు, ఇతర ప్రాజెక్ట్‌లను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. ఈసందర్భంగా ఆదర్శ విద్యాసంస్తల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు మాట్లాడుతూ..ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణితంలో రాణిస్తూ అన్ని అంశాల పై పట్టు సాధించాలన్నారు. ప్రతి ఒక్కరై శాస్త్రీయ ధృక్పథాన్ని అలవర్చుకొని శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వినియోగించాలన్నారు. అనంతరం మ్యాథ్స్ ఫేయిర్‌లో విజేతలుగా నిల్చిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు బీఏరావు, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**మల్హర్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త** మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన మహ్మద్ ఖాసీం(60) అనే వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...ఖాసీం కొన్ని సంవత్సరాలుగా మానసిక వ్యాధితో బాధపడుతూ గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా, వెంటనే కొయ్యూర్ పోలీసులకు సమాచారం చేరవేసినట్లుగా తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## కబ్జాకు గురైన భూమి ఇప్పించాలని వార్డు సభ్యుల డిమాండ్

**ఐనవోలు, డిసెంబర్22, ప్రభాతవార్త** గూడులేని నిరుపేదల కోసం టిడిపి ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాల భూమిని కొందరు కబ్జా చేసినట్లు ఐనవోలు గ్రామ వార్డు సభ్యులు చింత అశోక్, కే.సమ్మయ్య, సంగె శ్రీ ను, బి.రమేష్, మోలుగూరి మహేందర్‌లు గురువారం తెలిపారు. 2004 సంవత స్రరంలో టిడిపి ప్రభుత్వం కార్పొరేషన్ నిధులతో ప్రైవేట్ వ్యక్తుల నుండి వివిధ సర్వే నెంబర్లలో 16 ఎకరాల భూమిని కొనుగోలు చేసి అర్హులైన లబ్దిదారులకు ఇళ్ల స్థలాలను కేటాయించింది. కాగా సర్వే నెంబర్లు 1150, డిలో 7గుంటలు, 1163లో 34 గుంటలభూమిని ప్రభుత్వానికి విక్రయించిన సదరు వ్యక్తుల వారసులు అట్టి భూమిని కబ్జా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ భూమి కబ్జాకు గురి కాకుండా కాపాడి అట్టి భూమిని తమకు కేటాయించాలని కోరారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని గణిత విద్యా ర్థులు ఘనంగాజరుపుకున్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ఎల్ సౌజన్య మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన సిద్దాంతాలను విద్యార్థులకు వివరించారు. గణితాన్ని అర్థం చేసుకుని చదివితే సులభం అవుతుందన్నారు. కార్యక్రమంలో శ్రవంతి, డాక్టర్ రాజేందర్, డాక్టర్ కవిత, డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ ప్రీతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జీ20 లోగోతయారీపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలకోసం గోడపత్రిక ఆవిష్కరణ



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :** భారతదేశం జీ20దేశాల అధ్యక్షస్థానం చేపట్టిన క్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కార్యాలయ రాజ్‌భవన్ సూచనల మేరకు వ్యాసరచన, వక్తృత్వం, జి20లోగో తయారీపై విశ్వవిద్యాలయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు దీనికి సంబంధించిన గోడపత్రికను వీసీ ఆచార్య తాటికొండ రమేష్, స్టూడెంట్‌వెల్ఫేర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కనకరత్నం, జాతీయ సమన్వయ అధికారి డాక్టర్ ఈసం నారాయణతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 27న యూనివర్శిటీ లెవల్‌పోటీని నిర్వహించనున్నట్లు ఒక్కొ అంశంలో ఐదుగురు చొప్పున జనవరి 4,5తేదీలలో రాజ్భవన్‌లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారని, మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని స్టూడెంట్‌వెల్ఫేర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కనకరత్నం, జాతీయ సమన్వయ అధికారి డాక్టర్ ఈసం నారాయణ సంయుక్తంగా తెలిపారు.

## కేయూలో బంద్ విజయవంతం




**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 22 ప్రభాతవార్త :** కేయూలో వివిధ విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు అడ్మిషన్ పొందిన ప్రతీ ఒక్కరికి హాస్టల్ సదుపాయం కల్పించాలని విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థి నాయకులు వివిధ డిపార్ట్‌మెంట్స్ తిరుగుతూ యూనివర్శిటీలోని అన్ని డిపార్ట్‌మెంట్ బైకాట్ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ వెంటనే వీసీ, రిజిస్టర్ స్పందించి ప్రతీ ఒక్క విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించేంత వరకు విద్యార్థుల పక్షాన విద్యార్థి సంఘాల ఉద్యమాలు ఆగవని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు కల్లెపల్లి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ బాధ్యులు మూలవేణు, హతిరాం, స్టాలిన్, టీవీవీ బాధ్యులు గణేష్, ఎస్ఎస్ఎఫ్ బాధ్యులు నాస్తిక్, శివ, నవతేజ్, రోహిత్, ప్రణయ్ పాల్గొన్నారు.

## మిన్నలాపురం జలందర్‌కి జాతీయ సేవారత్న అవార్డు

**బచ్చన్నపేట, డిసెంబరు22 ప్రభాతవార్త :** ఆర్‌బీఐ చట్టాన్ని ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ అవినీతి అక్రమాలపై పోరాడుతూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న జాతీయ మానవ హక్కుల కమిటీ జనగామ జిల్లా అధ్యక్షులు మిన్నలాపురం జలందర్ హైదరాబాద్‌లోని సిటీ సెంట్రల్ కల్చరల్ హాల్‌లో స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా జాతీయసేవారత్న అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ మహాకవి మునిమనుమడు కావూరి శ్రీనివాస్, గూడూరు చెన్నారెడ్డి, జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, మానవ హక్కుల నేత నర్సింగరావు పాల్గొన్నారు.




# అంజలి మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
అంజలి మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ లో సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. అంజలి మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా తేదీ జనవరి 08 రోజున ప్రభుత్వ బాలుర పాఠశాల, నర్సంపేటలో ఏర్పాటు చేయానున్నారు. కోలాటం నృత్య పోటీలు పోస్టర్‌లను గురువారం నర్సంపేట



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంజలి మీడియా ఫౌండేషన్ చైర్మన్ కామిశెట్టి రాజు, నర్సంపేట మాజీ సర్పంచ్ గుంటి కిషన్, కార్యక్రమం సలహాదారులు ఆర్ ఎంపీ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్ ఎస్ హరిబాబు, బొబ్బ విద్యాసాగర్, రడం శ్రీనివాస్, కోలాటం పోటీల కో ఆర్డినేటర్ లు తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, తాళ్ల సునీల్, ఎస్కె బాబర్, గోర్కటి రాజ్‌కుమార్, కోలాటం టీంల డివిజన్‌లోని మండలాల ఇంచార్జ్‌లు అనూష, కత్తి రజిని, పూజారి రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీవీ రావు వర్ధంతి వేడుకలు



**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద మాలమహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ పి వి రావు 17వ వర్ధంతిని నిర్వ హించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాధు నర్సింహారావు నాయకులతో కలిసి పివి రావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సోదరభావంతో అన్నతమ్ముళ్ల లాగా కలిసి జీవిస్తున్న మాల మాదిగలను విభజించాలనే కుట్రతో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం దళితులను వర్గీకరించడం జరిగింది. దీనికి వ్యతిరేకంగా మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు దళితుల వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని భావించి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గౌరవ సుప్రీంకోర్ట్ దళితులను వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు లేదని ఇది పూర్తిగా జాతీయ సమస్య అని వర్గీకరణ కొట్టివేయడం జరిగింది. ఇది ముమ్మాటికీ పీవీ కృషే అని ఐన నాటి నుండి నేటి వరకు వర్గీకరణ చిచ్చు రగులుతూనే ఉంది. అలాగే పివి దళితుల ఐక్యతకు, అభివృద్ధికి ఎన్నో పోరాటాలు నిర్వహించి ఉద్యమాల కోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసారని అలాంటి మహనీయుని ఆశయాలు ఐనటువంటి దళితుల ఐక్యత, అభివృద్ధి, హక్కుల కోసం మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని అప్పుడే పీవీకి నిజమైన నివాళి అర్పించినట్లు ఒదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కునమల్ల కమలాకర్‌తో పాటు సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు పడిదం రాజేందర్, డివిజన్ ఉపాధ్యక్షుడు కడగండ్ల అశోక్ రావు, నర్సంపేట మండల అధ్యక్షుడు అసోద నర్సింగం, చెన్నారావుపేట మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, నాయకులు లింగమూర్తి, నర్సయ్య పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి టిఆర్ఎస్ బిజెపి చేసింది శూన్యం

**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి టిఆర్ఎస్ బిజెపి పార్టీ చేసింది శూన్యమని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. జిల్లా ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన హామీలన్ని బుట్ట దాఖలైనట్లేనా అని ఆయన ప్రశ్నించారు. పేద మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టాలని అందుకు జిల్లా ప్రజానీకం సహకరించాలని కోరారు. గురవారం భారత కమ్యూనిస్టు పారీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనలో ఎంతో ప్రముఖ పాత్ర పోషించిన ఓరుగల్లు జిల్లాను అభివృద్ధి చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం విఫలం చెందిందని కనీసం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యాలయాలను సైతం ఏర్పాటు చేయకపోవడం అందుకు అద్దం పడుతుందన్నారు. ఎంతో




ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు ఆర్భాటాలకి పరిమితమైన తప్ప ఆచరణలో ఏ ఒక్కరికి ఉపాధి కలిగించకపోవడం అన్యాయమన్నారు. వరంగల్‌లో ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ,ఇంటి పట్టాలు ఇస్తామని కేసీఆర్ రెండు రోజులు బస చేసి చేసి హామి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న హామీలన్నీ బుట్ట ధాఖలు అయ్యాయి తప్ప ఆచరణ నోచుకోకపోవడం దారుణం అన్నారు. పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణమే చేపట్టలేమని చేతులెత్తేయడం మరింత విడ్డూరంగా ఉందన్నారు. దళిత బంధు గిరిజన బంధు రైతు బంధు అంటూ అరకురా ఇచ్చి ఊదర కొడుతున్న ప్రభుత్వం పేదల ఇండ్లకు మాత్రం మూడు లక్షల రూపాయలు ఇస్తామడం సిగ్గుచేటు అన్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 23న జిల్లా ఆర్డీవో కార్యాలయాల వద్ద ఇంటి బంధు పథకం ప్రవేశపెట్టి అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల రూపాయాలు ఇవ్వాలని ప్రభుత్వ భూములు రక్షించే పేదలకు పట్టాలు ఇవ్వాలని ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందక్షళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని జయప్రదం చేఉయాలని కోరారు. జిల్లా ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిదులకు జిల్లా అభివృద్ధిపై ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదిర్శ వర్గ సభనఉయలు కామ్రేడ్ కన్నం వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి గడ్డం నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు కుమారస్వామి పాల్గొన్నారు.

# గ్రీన్ ల్యాండ్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి అక్రమార్కులనుపై కేసులు నమోదు చేయాలి



**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
నర్సంపేట పట్టణంలోని సర్వే నెంబర్ 8 వరమ్మతోటలో గల రెండు వేల రెండు వందల (2200) చదరపు గజాల గ్రీన్ ల్యాండ్ స్థలాన్ని కొంతమంది అక్రమార్కులు సబ్ రిజిస్టార్‌ను తప్పుదారి పట్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆయా రిజిస్ట్రేషన్ స్థలాలను మున్సిపాలిటీ కమిషనర్ రెవెన్యూ అధికారులతో కలిసి సబ్ రిజిస్టర్ పరిశీలించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ను రద్దు పరుస్తూ వారిపై భూఆక్రమణ, అధికారులను తప్పుదోవ పట్టించిన, ప్రభుత్వ ఆస్తిని కొల్లగొట్టిన, ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసిన చట్టాల కింద కేసులు నమోదు చేసి (పిడి) వారిపై చర్య తీసుకోవాలని సబ్ రిజిస్టర్‌కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండం రామానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓర్సు తిరుపలి, ఎలకంటి విజయ్‌కుమార్, తుమ్మలపెల్లి సందీప్, ఓర్సు సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్, పురుషోత్తం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థలో రామానుజన్ జన్మదిన వేడుకలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గణితము పట్ల అవగాహన పెంచుకొని మరింత ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం జక్కుల జగదీశ్వర్, గణిత ఉపాధ్యాయుడు మేడి రమేష్ గౌడ్, వల్ల వేణు, కాపరబోయిన రమేష్, శ్రీనివాస్, అల్లం రవికుమార్, రమేష్, పొన్నం రమేష్, రమాదేవి, స్వప్న, కొండపర్తి దివ్య, జ్యోతి, స్రవంతి, శైలజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీఎస్ఎస్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



జడ్పీఎస్ఎస్ మోడల్ పాకాల రోడ్ నర్సంపేట పాఠశాల యందు జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి తర్వాత గణిత క్విజ్, వ్యాసరచన, గణిత ముగ్గులు, గణితమేళా, గణిత పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. వీరిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రధానోపాధ్యాయులు జి రమేష్ బాబు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ఒక ఆదర్శప్రాయమైన టువంటి వ్యక్తి, భారతదేశానికి గణితపరంగా గొప్ప సేవ చేసినటువంటి పరపురాని వ్యక్తి అని మీరు కూడా ఆరోగ్యకరమైన వాతావరణంలో ప్రశ్నించే తత్వాన్ని పెంచుకొని అంత గొప్ప వారు మీరు కావాలని విద్యా ర్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి రమేష్ బాబు, ఏ రమాదేవి, పి కుమారస్వామి, ఏం మురళి, ఎస్ సునీత, జి సుజాత, వి సురేందర్, వి. ఉమాదేవి, పి. శ్యాంప్రసాద్, వి. రమా తదితరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న పలువురు దొంగల అరెస్ట్

**-ఈస్ట్ జోన్ డిసిపి వెంకటలక్ష్మీ**

**నర్సంపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



పని పాట లేని జల్సాలకు అలవాటు పడి తాళం వేసి ఉన్న గృహాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న దొంగలను అరెస్ట్ చేసినట్లు వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు నర్సంపేట పోలీస్ స్టేషన్లో సంబంధించిన వివరాలు వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం సంకేపల్లికి చెందిన జింక నాగరాజు అనే వ్యక్తి జులాయిగా తిరుగుతూ జల్సాలకు అలవాటు పడ్డాడు అన్నారు. ఇదే క్రమంలో 2010 నుండి అనేక దొంగతనాలకు పాల్పడ్డాడు అన్నారు. అక్కడి నుండి తిరిగి నర్సంపేట గీసుకొండ ప్రాంతాల్లో కొద్ది రోజులుగా తిరుగుతున్నాడని అన్నారు. ఇక్కడ ఇళ్లకు తాళం వేసి ఉన్న వాటిని గుర్తించి చాకచక్యంగా దొంగతనాలకు పాల్పడుతున్నాడని అన్నారు. వాటిని తన మిత్రులైన నాగుల ప్రవీణ్, కట్ట రాజు, ఇల్లందుల ప్రశాంత్, వల్లంపట్ల పరమేశులతో సొమ్మును చేరవేస్తున్నాడన్నారు. బుధవారం రాత్రి చోరీ కోసం నర్సంపేట కుహోండా ఆక్టివ్ బండి మీద వస్తుండగా నర్సంపేట సమీపంలో వాహనాల తనీఖీలో పట్టుకోవడం జరిగిందని అన్నారు. వీరి వద్ద నుండి 33 తులాల బంగారం, 115 తులాల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరళించామ న్నారు. ఇట్టి కేసులను చేధించిన నర్సంపేట రమేష్ ఎస్ఐలు రవీందర్, సురేష్, సూర్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సిబ్బంది సునీల్, రవి తదితరులను అభినందించారు. ఏసిపి సంపత్ రావు, సిఐలు సూర్యప్రసాద్, ఎస్సైలు సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

# పాపయ్యపేటలో సోలార్ దీపాలు అందజేత

**చెన్నారావుపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని విద్యార్థులకు గురువారం సోలార్ దీపాలను అందించారు. శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు పాఠశాల యాజమాన్య కమిటీ జాటోతు యాకుబ్, సర్పంచ్ ఉప్పరి లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ, ఈఎల్ఈడి దీపాలను పంపిణీ చేశారు. పాఠశాల యాజమాన్య కమిటీ వారు ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సునీత, టీచర్ చంద్రకళ, సిఆర్పి హేమలత, బాలు, వేణుబాబు, రవీందర్, ప్రతాప్, వినోద్, నరసింహాస్వామి, విద్యార్థులు తేజ, అన్వేష్ పాషా, ఆణిముత్యం, వీరు గణేష్, దిలీప్, మానస, సరిత, అంకిత పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో 4వ తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక

**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**
ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుండాలని, అలాగే విధి నిర్వహణ లో సైతం నిబద్ధతతో పనిచేయాలని టిఎన్‌జిఓస్ ములుగు జిల్లా అధ్యక్షులు టి. జ్ఞానేశ్వర్ సింగ్, జిల్లా కార్యదర్శి పోలు రాజు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా జరిగింది. నాల్గవ తర గతి ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ దాస్య నాయక్, మహబూబాబాద్ జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యాకుబ్, హన్మ కొండ



జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ట్రేజరర్ ఎస్. డి సత్తర్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు తమకు ఎలాంటి సమస్య వచ్చినా ఐక్యతతో పరిష్కంచుకోవాలని వారు సూచించారు. నాల్గవ తరగతి ఉద్యోగులు ఐక్యతతో ఉండాలని నూతన కమిటీ సంఘ సభ్యుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. సంఘ సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా జిల్లా కమిటీ దృష్టికి తీసుకుపోవాలని వారు సూచించారు. సంఘ సభ్యులకు టిఎన్‌జిఓస్ సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని టి. జ్ఞానేశ్వర్, పోలు రాజులు తెలిపారు. కాగా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షునిగా జి. రమేశ్, ఉపాధ్యక్షులుగా ఎల్. ఆగయ్య, యు. ఐల్లమ్మ, కార్యదర్శిగా పి. రాజేశ్వర్ రావు, సహాయ కార్యదర్శులుగా ఎస్‌డి సిరాజ్, ఆర్. జయపాల్, కోశాధికారి వి. రాజేందర్, ఆఫీస్ కార్యదర్శి ఏ. అభిలాష్ లు ఎంపికయ్యారు. నూతనంగా ఎంపికైన జిల్లా కమిటీ టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చిన నాల్గవ తరగతి ఉదో ్యగుల సంఘం జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ములుగులో బిఆర్‌ఎస్ ధర్నాను విజయవంతం చేయాలి

**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర రైతన్నల కోసం ముఖ్యమంత్రి కేసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ల ఆదేశం మేరకు కేంద్రం అవలంభిస్తున్న రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేఖ విధానాలకు నిరసనగా ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 23 శుక్రవారం చేపట్టే ధర్నాకు రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జిల్లా బిఆర్‌ఎస్ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ లు సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ తీరు దారుణంగా ఉందని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత ్వ నిర్ణయాలు రైతుల పాలిట శాపంగా మారాయని వారు పేర్కొన్నారు. కల్లాల నిర్మాణం పూర్తయ్యాక, వ్యవసాయ కల్లాలకు ఉపాధి హామి నిధులు తిరిగి ఇవ్వడం సరికాదని, ఆ నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలని తెలిపారు. రైతులకు నష్టం చేసేలా కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని బిఆర్‌ఎస్ ప్రభుత ్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వారు తెలిపారు. ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు చేపట్టే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. కాగా ములుగు బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, వెంకటాపూర్ బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, రైతు బంధు సమితి జిలా ్ల అధ్యక్షులు పల్ల బుచ్చయ్యలు కూడా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులకు వేర్వేరు ప్రకటనల్లో పిలుపునిచ్చారు.

# గణితానికి మూలం సున్నాను కనిపెట్టిన దేశం భారత్

**◆బిట్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ గిరిగాని కవిత ◆ఘనంగా మ్యాథ్స్ డే సెలబ్రేషన్స్**

**ములుగు టౌన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**
గణిత శాస్త్రానికి మూలం అయిన సున్నాను కనుగొన్నది భారతీయ పురాతన శాస్త్రవేత్త బ్రహ్మగుప్తుడు అని, ప్రపంచం మొత్తం ఏ సంఖ్యకు అయినా సున్నాను యాడ్ చేయాల్సిందేనని బిట్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ గిరిగాని కవిత అన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గురువారం బిట్స్ పాఠశాలలో మ్యాథ్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ అంశాలకు సంబంధించిన ప్రదర్శనలు తీసుకువచ్చి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గిరిగాని కవిత మాట్లాడుతూ మనిషి జీవితంలో గణతంతో అవినాభావ సంబంధం ఉందని, ఏ విషయాన్ని తీసుకున్నా అందులో మ్యాథ్స్ ఉంటుందన్నారు. చిన్నప్పటి నుండి మ్యాథ్స్ పై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం వారికి తోడ్పాటునందించాలని, కానీ ఒత్తిడి తీసుకురావద్దన్నారు. పిల్లలకు ఇష్టమైన సబ్జెక్ట్‌లో వారు రాణించేలా చొరవ తీసుకోవాలని, అన్ని విషయాల్లో ప్రతిభ కనబర్చేలా సహకరించాలన్నారు. ఉత్తమ ఎగ్జిబీట్లను చేసుకొని వచ్చిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్, సుష్మ, రోజా, శ్రావణి, రాజ్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్‌లో ఘనంగా శ్రీనివాస్ రామానుజన్ జయంతి

**గణితం ప్రతి ఒక్కరికి జీవనాధారం**

**మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి. కరుణాకర్**

**వెంకటాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**
వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మాడల్ స్కూల్‌లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామాజన్ 135వ జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రాయింగ్, క్విజ్, రంగోళి, గణినిం ఎగ్జిబిషన్ కాంపిటేషన్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్




కరుణాకర్ మాట్లాడుతూ గణితమే ప్రతి మనిషికి జీవనాధారమని తెలిపారు. గణితం లేనిది మనిషి మనుగడ సాధ్యం కాదని అన్నారు. గణితం లో ప్రతి ఒక్కరు నిష్ణాతులు కావాలని అన్నారు. ఈ సందర్భంగా రామానుజన్ సేవలను ఆయన విద్యార్థులకు వివరించారు. పోటీలలో గెలు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ములుగు వార్త

## రామప్పలో రాష్ట్రపతి పర్యటనకు భద్రతా ఏర్పాట్లు

**పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్**

**వెంకటాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 28న సందర్శన కోసం వస్తున్నందున భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రతా ఏర్పాట్లను ములుగు జిల్లా ఎసీ ్ప సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖపరమైన అన్ని భద్రత చర్యలను చేపడుతు న్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు తావు లేకుండా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగం గానే హెలీ ప్యాడు నిర్మాణం, దేవాలయం వద్ద భద్రత, మూడు అంచెల భద్రత ఏర్పాటు, రాష్ట్రపతి పర్యటన ముగించే వరకు రోజుకు మూడు సార్లు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ చే తనిఖీలు చేయడం, సేఫ్ రూం యొక్క పటిష్టత తదితర అంశాలను సంబంధిత అధికారులతో చర్చించి దిశా నిర్దేశం, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకాన్, ఏటూరునాగారం ఏఎస్పీ అశోక్ కుమార్, ఏఎస్‌పీ ఏఆర్ సదానందం, డిఆర్‌ఓ, సబ్ డివిజన్ సి.ఐలు, ఎస్.ఐలు, తహసీల్దార్, పురావస్తు శాఖ, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, పంచాయతీ రాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖల ఎస్.ఇ, ఏఈలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు గన్ రెడ్డి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం విదార్థినీ విద్యార్థులకు రంగోళీ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ ప్రపంచం గర్వించదగిన గణిత శాస్త్రవేత్తని, ఆయన స్ఫూర్తితో ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే గణితం పట్ల అభిరుచిని పెంచుకొని తమ భవిష్యత్తును నిర్దేశించుకోవాలని తెలిపారు. గణితం సబ్జెక్టు అనేది అన్ని సబ్జెక్టులతో సంబంధం కలిగి ఉంటుందని, నిత్య జీవితంలో ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. గణిత ఉపాధ్యాయురాలు పి. మమత క్విజ్ మాష్టరుగా వ్యవహరించారు. గణిత భావనలపై అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు ఉత్సాహంగా సమాధానా లిచ్చారు. ఎం. సంజన గ్రూపులో ప్రథమ స్థానంలో నిలువగా కె. మమత గ్రూపులో ద్వితియ స్థానంలో నిలిచింది. విజేతలను ప్రధానోపాధ్యాయులు గన్ రెడ్డి ఆది రెడ్డితో పాటు ఎండీ. యాసిన్, కృష్ణ కుమారి, రవీందర్, మల్లికార్జున్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వేరోస్ ములుగు జిల్లా కమిటీ ఎన్నిక

**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**



స్వేరోస్ ఇంటర్నేషనల్ ములుగు జిల్లా కో ఆర్డినేటర్ గుండాల రఘు స్వేరో ఆధ్వర్యంలో ఏటూరునాగారం లోని బిఆర్ ఫంక్షన్ హాలులో ఈ నెల 23 న మధ్యాహ్నం 2 గంటలకు నూతన కమిటీ నిర్మాణం జరుగు తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీ లకులుగా స్వేరోస్ ఇంటర్నేషనల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్ల కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకబత్తిని వీరన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికల ఇంచార్జీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర రాజు, కాళేశ్వరం జోన్ అధ్యక్షులు వేల్పుల సురేందర్ లతోపాటు ములుగు జిల్లా లోని స్వేరోస్ నాయకులు పాల్గొంటారని అన్నారు. జ్ఞాన సముపార్జనే లక్ష్యంగా జిల్లాలోని 9 మండలాల లోని స్వేరోస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :
డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతంలో గల స్థలం తమకు చెందిందని ఆర్‌టీసీ అధికారులు నేషనల్ హైవే అధికారులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్‌హెచ్ గురువారం స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ స్థలం కావడంతో ఎన్‌హెచ్ అధికారులు ఆ స్థలాన్ని జీపీకి విడిచి పెట్టడంతో ఆ స్థలంలో సుందరీకరణ పనులు చేపట్టారు.

–ఎన్‌హెచ్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే సమస్యలు..:

రోడ్డువిస్తరణలో భాగంగా బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడం జరిగింది. అదేక్రమంలో ఎన్‌హెచ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు గద్దెను నిర్మించడం జరిగిందని స్థానిక సర్పంచ్ సురేష్‌కుమార్ తెలిపారు. వివిధ సంఘాల అభ్యర్థన మేరకు



అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇందిరా నగర్ సర్వీసు రోడ్డు, గాంధీ చౌరస్తావద్ద డ్రైనేజీ కాలువ నిర్మించకుండా ఎన్‌హెచ్ అధికారులు నిర్లక్ష్యం వహించారని తెలిపారు. అంబేద్కర్ వద్ద సుందరీకరణ చేయడానికి ఆర్‌టీసీ అధికారులకు వినతిపత్రం అందచేయడం జరిఇందన్నారు.

–ఇద్దరి మధ్య సమన్వయం ఉండాలి..:

బస్టాండ్‌వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దగల భూమికి హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ అన్నారు. ఎన్‌హెచ్, ఆర్‌టీసీ, జీపీ అధికారులను పిలిపించిసమ్య పరిష్కారం కోసం మాట్లాడడం జరిగిందన్నారు. కానీ ఎన్‌హెచ్ అధికారులు లికితపూర్వకంగా ఉన్నటువంటి పత్రాలను చూపించలేదని తహసీల్దార్ తెలిపారు. ముగ్గురు కలిసి మాట్లాడుకుని సమస్య పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. కార్యనరకమంలో ఎన్‌హెచ్‌పీడీ ఉట్కూరి రంగారావు, రిటైర్డు తహసీల్దార్ వీరాచారి, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గుర్రంరాజు, కోఆప్షన్ సభ్యులు బెల్లంకొండ కృష్ణారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, నాయకులు చింత శ్రీనివాస్, గాదెరాజు, కనకం గణేష్, గుండెమల్లేశ్, గుర్రం శంకర్, ఈవోసత్యనారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



జఫర్‌గడ్, డిసెంబరు22 ప్రభాతవార్త :
మండలంలోని కూనూరు మోడల్‌స్కూల్ మండలకేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో గణితమేళా, గణిత క్విజ్‌తోపాటు పాఠశాల విద్యార్థులకు గణిత అష్టావధానాన్ని ఏర్పాటుచేశారు. గణిత ఉపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, గాజుల రవి ఆధ్వరనయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు గణితమేళాలో నిరూపణలు చేయగా గ్రామస్తులు, ఎస్ఎంసీ సభ్యులు గణిత మేళాపట్ల సంతోషం వ్యక్తంచేశారు. అనంతరం గణిత క్విజ్ నిర్వహించారు. అడ్లూరి నరసింహమూర్తి గణిత అష్టావధానాన్ని ఏర్పాటు చేసి అనేక అంశాలపై వేదగణితం యొక్క సులభసూత్రాలను జోడీస్తూ గణిత అష్టావధాన కార్యనరకమం ఆద్యంతం ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉత్సాహభరితరంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డు డీఈవో గణితం యొక్క అవసరాన్ని వివరించారు. అనంతరం గణిత టాలెంట్ పరీక్షల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు పాఠశాల దాత ముచ్చశ్యాం సుందర్‌రెడ్డి బహుకరించిన ఆర్‌డి.శర్మ పుస్తకాలను హరిత, సాత్విక, చరణ్‌తేజలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్, జఫర్‌గడ్ ప్రధానోపాధ్యాయులు గణేష్‌రెడ్డి, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

పాలకుర్తి, డిసెంబరు22 ప్రభాతవార్త :
పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ప్రభుత్వ దేవాలయాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ఆలయాలను ఆధునీకరిస్తుందన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కళ్యాణకట్ట, గోశాల, రైలింగ్, రోడ్ల విస్తరణ పనులు, ఆర్చి పాలకుర్తి సోమయాజుల విగ్రహ పనులను ప్రాంగణంలో కాటేజెస్, రైలింగ్ పార్కింగ్ తదితర పనులను నిర్దేశించిన పనులు గుడువులోగా పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం విశాలంగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆయన వెంట ఆలయ

## దేశంలో ఆకలి, నిరుద్యోగం పెరిగిపోయింది




జనగామ టౌన్, డిసెంబరు22 ప్రభాతవార్త :
మోడీ నేతృత్వంలో దేశంలో ఆకలి నిరుద్యోగం పెరిగిపోయిందని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాలమల్లేశ్ అన్నారు. గురువారం జిల్లా అధ్యక్షుడు మండల గట్టుమల్లు అధ్యక్షతన గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్ జనగామలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సదస్సులో పాల్గొన్న ఎన్.బాలమల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడీప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. సదస్సులో బీకెఎంయు జాతీయ ఉపాధ్యక్షుడు టి.వెంకట్రాములు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మిక సంఘాలు వామపక్షపార్టీల నాయకులు ఎంపీలు పార్లమెంట్‌లో పోరాడి సాధించుకున్న జాతీయ ఉపాధి చట్టాన్ని తీసుకవస్తే మోడీప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి సన్నాహాలు చేస్తుందన్నారు. సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్, నల్లపెద్దమైసయ్య, బంటుపాండు, దండుగుల ఐలయ్య, మోతె వెంకటయ్య, పిట్టల కుమార్, బర్ల అంజయ్య, రడపాక సత్తయ్య, సముద్రాల రాజు, శాడ ఎల్లయ్య, సీపీఐ నాయకులు చొప్పరి సోమయ్య, నాగరాజు, దేవేంద్ర పాల్గొన్నారు.

## టీఎస్‌యుటీఎఫ్ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

బచ్చన్నపేట, డిసెంబరు22 ప్రభాతవార్త :
ఈనెల 24న సెయింట్ మేరీస్ హైస్కూల్ జనగామలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ జనగామ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. గురువారం బచ్చన్నపేట మండల కమిటీ సమావేశంలో టీఎస్ జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేశ్ మాట్లాడుతూ ఈ మహాసభలలో ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సదస్సుకు ముఖ్య వక్తగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి హాజరువతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ బచ్చన్నపేట మండల అధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గుండె కనకయ్య, బేతి శ్రీధర్,గొట్టె కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తి కేంద్రం వినియోగించుకోవాలి

పాలకుర్తి, డిసెంబరు22 ప్రభాతవార్త :
రైతులందరు ఉత్పత్తి దారుల కేంద్రం వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని శ్రీసోమేశ్వర మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘంలో ఉన్న రైతులందరికి నాణ్యమైన ఎరువులు, వితనతనాలు అందించడంతోపాటు మిగతా రైతులకు అందించాలని అన్నారు. ఇలాంటి చక్కటి అవకాశాన్ని అందరుకూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి



స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు22 ప్రభాతవార్త :
నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో ఇండ్లులేని నిరుపేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని, గుడిసెలు వేసుకుని గత 21రోజుల నుంచి వివిధ దశల వారిగా పోరాటం చేస్తున్న గుడిసెవాసులకు మద్దతుగా సీపీఎం పార్టీ మడల కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాజవరం గ్రామ గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి ఇండ్లు కట్టివ్వాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ తరుపున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎడ్ల ప్రశాంత్, ఇరుగు ఎల్లయ్య, ఎడ్ల శ్రీనివాస్, గంగరపు విష్ణు, ఇరుగురాజమ్మ, చిలుక లక్ష్మి, మునిగల రాధిక, ఎడ్ల అనిత పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ప్రాథమిక బడి..

- నిలిచిపోయిన కిచెన్‌షెడ్ పనులు
- వర్షాకాలం విలవిల.. ఎండాకాలం వెలవెల..
- పెచ్చులూడి ఆందోళనలో విద్యార్థులు
- పాఠశాల పరిస్థితిపై అధికారులు స్పందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్, ప్రభాతవార్త :
మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుని స్లాబ్ పెచ్చులూడి పడుతూ గోడలలో పగుళ్లు ఏర్పడి గదులలో కూర్చోడానికి విద్యార్థులు జంకుతుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఏళ్లుగడుస్తున్నా అంగన్‌వాడీ కేంద్రాల కొరకు బడి వెనుకాల గల పల్లెప్రకృతి వనంలో నిర్మాణ పనులు చేపట్టిన గదులు నిధులు లేక పిల్లర్లకు మాత్రమే పరిమితం కావడంతో పాఠశాల గదులను అంగన్‌వాడీ కేంద్రాలకు ఉపయోగించడం జరుగుతుంది. అదేవిధంగా నిధులు రాక కిచెన్‌షెడ్ నిర్మాణం పనులు జరిగి నిలిచిపోవడంతో స్టోరేజి రూమ్‌ను వంటగదికి ఉపయోగిస్తున్నారు. పాఠశాల పరిస్థితి శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లుతున్నారు. అసలే నిరుపేదలు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించలేని పరిస్థితి ఏర్పడుతుందని పిల్లల చదువులు ఆగమ్యగోచరంగా తయారయ్యాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి అదనంగా రెండు తరగతి గదుల నిర్మాణంతోపాటు వంటగది పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు, విద్యార్థుల



తల్లిదండ్రులు కోరుతున్నారు.

**– వర్షాకాలం స్లాబ్ కురుస్తుంది..: సర్పంచ్ గోవింద్ ఆనందం**

పాఠశాల భవనం నిర్మించి దాదాపు 50 సంవత్సరాలు గడుస్తున్నాయి. పాఠశాల గదులు శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడి పడుతున్నాయి. వానాకాలం వస్తే స్లాబ్ కురవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తరగతి గదులలో కూర్చోడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున అధికారులు స్పందించి రెండు తరగతి గదులతో కూడిన నూతన భవన నిర్మాణం చేపట్టాలి.



**– నిధులు రాక పనులు నిలిచిపోయాయి..: వార్డుసభ్యులు జోగు లింగస్వామి**

వంటగది లేక స్టోరేజి రూమ్‌ను వంటగదికి ఉపయోగించడం జరుగుతుంది. వాస్తవానికి కిచెన్‌షెడ్, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణ పనులు ఈజీఎస్ ద్వారా చేపట్టడం జరిగింది. కానీ సరైన సమయంలో వాటికి కేటాయించిన నిధులు విడుదల పూర్తిగా రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. అధికారులు స్పందించి నిధులు విడుదల చేయిస్తే వంటగది పనులు పూర్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా వంట చేసే కార్యకర్తలు వంటకు సంబందించిన నిత్యావసర సరుకులను కొనడానికి అప్పులుచేసి ఖర్చుచేస్తే సమయానికి డబ్బులు పడక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలి.



# ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

## ప్రతీ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్ బట్టల బజార్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ హాజరుకాగా వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆలయ చైర్మన్‌గా అప్పారాజు చంద్రమోహన్ (రాజు), ధర్మకర్తలు చిట్టిమల్ల సురేష్, గంగిశెట్టి హరినాథ్, పప్పుల మంజుల, బిట్ల శేఖర్, కటకం రాములు, ఎక్స్ ఆఫీసియో టి. రత్నాకర్‌లను దేవాదాయ ధర్మాదయ శాఖ జీ. సంజీవరెడ్డి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎన్. వెంకట్రావు, కొలిపాక శ్రీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి. రమేష్ బాబు, మర్రి రవి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# జాతీయ స్థాయి జూనియర్ బేస్ బాల్ పోటీలకు కేజిబివి విద్యార్థినీలు



**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 22:** ఈ నెల 26నుండి 30 వరకు కేరళలోని కొల్లంలో జరిగే జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు వేలేరు కేజిబివి విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్రవంతి తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి జడ్పీటీసీ చాడ సరిత ముఖ్య అతిథిలుగా హాజరై జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలకు అభినందించి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పీఈటి కిరణ్మయి హన్మకొండ జిల్లా బేస్ బాల్ కార్యదర్శి అర్జున్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో స్టేట్ రెండవ ర్యాంక్

**నడికూడ,ప్రభాతవార్త:**



గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మాథమెటిక్స్ ట్యాలెంట్ టెస్ట్‌లో నడికూడ మండల కేంద్రానికి చెందిన గాయత్రి అనే విద్యార్థిని స్టేట్ రెండవ ర్యాంక్ సాదించింది. హైదరాబాద్‌లోని రవింద్రభారతిలో ప్రశంసా పత్రంతో కూడిన అవార్డు అందుకుంది. రాష్ట్ర స్తాయిలో ర్యాంక్ సాదించి అవార్డు అందుకున్న నడికూడకు చెందిన లోకటి నగేష్ సునితల కూతురు హన్మకొండ శైన్ స్కూల్ లో చదువుతున్న గాయత్రి అనే విద్యార్తినిని గ్రామస్తులు మరియు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# ఘనంగా ముల్కనూర్‌లో మ్యాథ్స్ డే



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22:**

ముల్కనూర్ లోని కళాశాలలో ఘనంగా మ్యాస్‌డే విద్యార్థులు నిర్వహించారు. గురువారం రోజున ఏకేవీఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ భారత దేశం గణితశాస్త్ర పితామహుడు అయన శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామానుజం గణిత శాస్త్రంలో మెలకువలను విద్యార్థులకు సులభంగా అర్ధమయ్యే రీతిలో రూపొందించారని కొనియాడారు. అనంతరం మ్యాస్ డే సందర్భంగా క్విజ్ పోటిలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యపకులు కుమారస్వామి ఐలయ్య శ్రీనివాస్ పుల్లా అరుణ రెంటాల సుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రిని కలిసిన కార్మిక నాయకులు

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 22:**

భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ కార్మిక నాయకులు కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ బాస్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకే అందించి శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే దాస్యం మంత్రితో కార్మిక సమస్యలు గురించి మాట్లాడుతూ కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను, పూట గడవని పరిస్దితులలో కొన్ని కార్మిక కుటుంబాల ఉన్నాయని వివరించారు.

వీరంత నానియోజకవర్గానికి చెందిన కార్యికులు వీరి బతుకు తెరువు పై కొంత అవగాహన ఉందని తమరి ద్వారా వీరి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి మల్లారెడ్డి తప్పకుండ సాధ్యమైనంత వరకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రి ని కలిసిన వారిలో బిఎన్‌అర్‌కెఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల శివకుమార్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎండి సాధిక్, హన్మకొండ టౌన్ అధ్యక్షులు సిరికొండ బిక్షపతి, హన్మకొండ టౌన్ ప్రధాన కార్యదర్శి గంగాధర రాజు, హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు పొనుగోటి కొండయ్య, హన్మకొండ టౌన్ కోశాధికారి పెద్ది రఘుపతి రెడ్డి, హన్మకొండ అర్బన్ సహాయ కార్యదర్శి మంజల బాల శౌరి, రాష్ట్ర పెయింటర్స్ సంగం కో కన్వీనర్ తాటి సత్యనారయణ, హన్మకొండ జిల్లా ప్లంబింగ్, సానిటరీ అధ్యక్షులు కొక్కుల కృష్ణయ్య, మాజీ సగర సంఘం అధ్యక్షులు కానుగంటి రవి, నల్లా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# సెయింట్ మేరీస్ స్కూల్లో రామానుజం జయంతి వేడుకలు




**హసన్ పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 22:**

గ్రేటర్ వరంగల్ పరిధిలో 66వ డివిజన్ హసన్‌పర్తి సెయింట్ మేరీస్ హై స్కూల్లో గురువారం గణిత శాస్త్రవేత్త శ్రీ రామానుజం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 1తరగతి నుండి 10తరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల గణిత మెలకువలతో నాటికలను ప్రదర్శించారు. గణిత సూత్రాలను చాటులపై ప్రదర్శిస్తూ మిగతా విద్యార్థులతో క్విజ్ పోటిలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యయులు వివిధ రకాల గణిత సూత్రాలను విద్యార్థులకు సులభ పద్దతిలో వివరించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గణితానికి నిజ జీవితానికి ఎంతో సారూప్యత ఉంటుందని అన్నారు. మనిషి నిజ జీవితంలో ప్రతి రోజు ఎరకరడో ఒకరకంగా గణితాన్ని ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. గణితం లేకుండా నేడు సమాజంలో జీవించడం ఎంతో కష్టంతో కూడుకున్న పని అని విద్యార్థులకు గణితం యొక్క ఉపయోగాన్ని వివరించారు. గణితానికి భారతదేశమే మూలమని ఎంతో మంది మేధావులు గణితశాస్త్ర వేత్తలు నిరూపించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. గణిత అభివృద్దిలో శ్రీనివాస్ రామానుజన్ ఎంతో కృషి చేయడం వలన ఆయన పుట్టిన రోజు వేడుకలను జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి విద్యార్ది గణితం పట్ల ప్రత్యేక మక్కువను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు వెలిగేటి కల్పనా రెడ్డి, ఎలక రాజు సదానందం గడ్డం వెంకటేశ్వర్లు ద్రి నారాయణరెడ్డి లతో పాటు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ రోప్ పై అవగాహన కార్యక్రమం

## వరంగల్ ట్రాఫిక్ ఇన్సె పెక్టర్ జి.బాబులాల్

**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 22:**

నగరంలోని ఆటోడ్రైవర్లు ఆపరేషన్ రోప్ పై అవాహన కలిగి ఉండాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్సె పెక్టర్ జి.బాబులాల్ అన్నారు. గురువారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి. రంగనాథ్ ఐపిఎస్ఆదేశాల మేరకు వరంగల్ రైల్వే స్టేషన్ అడ్డా ఆటో డ్రైవర్లకు ఆపరేషన్ రోప్( రిమూవల్ ఆఫ్ ఆబ్స్ట్రాక్టివ్ పార్కింగ్ అండ్ ఎంక్రోచ్మెంట్) లో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ డ్రైవర్లూ తమ వాహనాలను ఒక క్రమపద్దతిలో పార్కింగ్ చేసుకోవాలని, ప్రయాణికులను ఎక్కించు కునేటప్పుడు క్యారేజ్ వే బయట ఆటోలను నిటుపుకొని ఎక్కించు కోవాలని సూచించారు. తమ అడ్డాలను ట్రాఫిక్ కి అంతరాయం లేని చోట మార్చుకోవాలని వచ్చే నెల జనవరి 1వ తారీకు నుండి ట్రాఫిక్ రూల్స్ పాటించాని డ్రైవర్ల ఆటోలను ఆర్.టి.ఓ చట్టం ప్రకారం కేసులు రాస్తామని వెనక ముందర నెంబర్‌ప్లేట్స్ లేని ఆటోల ఓనర్స్ మీద చీటింగ్ కేసులు నమోద్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐలు రాజబాబు, రావెళ్ల రామారావు, ఆర్ఎస్ఐ శ్రవణ్ కుమార్, ఆర్పిఎఫ్ ఇన్సె పెక్టర్ కృష్ణ, ఏరియా కార్పొరేటర్ సునీల్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# పల్లె ప్రకృతి వనాలను పరిశీలించిన సీఈవో

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22:**

భీమదేవరపల్లి మండల పరిధిలలోని గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలను జెడ్పి సీఈవో వెంకటేశ్వర రావు పరిశీలించారు. గురువారం రోజున ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో జెడ్పిసీఈవో భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన పల్లె ప్రకృతి వనం పల్లె ప్రకృతి వన నర్సరీ సిసి రోడ్లు సైడ్ డ్రమ్స్ గ్రామ అభివృద్ధి పనులను పరిశీలించి నర్సరీలో ఉత్పత్తి చేసే మొక్కల పై పల్లె ప్రకృతి వన పనుల పై గ్రామ వివిధ అభివృద్ధి పనులపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో నాగరాజు ఏపీవో కుమారస్వామి గ్రామ సర్పంచ్ శాంతి కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణపై కుట్రపూరిత రాజకీయం చేస్తున్న బీజేపీ

**-జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ కుట్రపూరిత రాజకీయం చేస్తుందని జడ్పీచైర్మన్, జిల్లాపార్టీ అధ్యక్షులు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామ జిల్లాలోని యశ్వంత పూర్‌లోని బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలను కూల్చే ప్రయత్నం చేస్తున్నారని, బీజేపీ ఏతర రాష్ట్రంలో మంత్రులను, ఎంపీలను, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలపై ఈడీ, ఐటీ రైడింగ్‌లతో వారిని లొంగదీసుకుని ప్రభుత్వాలను అస్థిర పరుచుటకు ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగ బద్దంగా



ఎన్నిక కాబడిన ప్రభుత్వాలను కూల్చడంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో చూపించకపోవడమే కాకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్‌పార్టీ జనగామ మండల మహిళా అధ్యక్షురాలు రేఖ రాజు, ఎంపీటీసీ వెంకటేశం, లింగంపల్లి సర్పంచ్ రవీందర్, బీఆర్‌ఎస్‌వీ జిల్లా సోషల్‌మీడియా ఇన్‌చార్జి మంబు ఉదయ్, నాయకులు సుధాకర్, ఎల్ల శ్రీను, రాజేష్, వెంకటేష్, రమేష్ ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు పాల్గొన్నారు.

**-నేటి ధర్నాను జయప్రదం చేయాలి..:**

జనగామలోని చౌరస్తా ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంపత్‌రెడ్డి తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండలపార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, రైతుబంధు కోఆర్డినేటర్లు, కోఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, రైతులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ శవయాత్ర

*జనగామ, డిసెంబరు22 ప్రభాతవార్త :* స్థానిక జనగామ పట్టణంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 3వేల మంది విద్యార్థులతో గురువారం ప్రభుత్వ శవయాత్ర నిర్వహించి దగ్ధం





చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, అవినీతి, విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శవయాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గత మూడుసంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్రంలో 32లక్షల మంది పేద విద్యార్థులు రియంబర్స్‌మెంట్ మీద ఆధారపడి చదువుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న 2200కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రస్తుతం స్కాలర్‌షిప్‌లను ప్రతినెల రూ.3500 చొప్పున ప్రతీ విద్యార్థి అకౌంట్‌లో వేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి చూస్తే అతిభయంకరంగా ఉన్నాయని, సంక్షేమ హాస్టళ్లలో తరుచు ఫుడ్‌పాయిజన్ అవుతు విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతుంటే ఏ ఒక్కనాయకుడు కూడా విద్యార్థి హాస్టళలో ఉన్న సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. సంక్షేమహాస్టళ్లలో ఉన్న సమస్యలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి నిజానిజాలను నిగ్గతేల్చాలని డిమాండ్‌చేశారు. విద్యారంగ సమస్యలపై పోరాడుతున్న విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా వెనకకు తీసుకోవాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ



సమస్యలు పరిష్కరించాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ప్రగతి భవన్ బద్దలు కొడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్, జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొన్నాల రమేష్, తోట హృతిక్‌సాయి, శివ, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నిమతాలను గుర్తించిన మహానుభావుడు సీఎం కేసీఆర్

**మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*పాలకుర్తి, డిసెంబరు22 ప్రభాతవార్త :* దేశంలో ఎక్కడాలేనివిధంగా అన్నిమతాలను పండుగలను గుర్తించి కానుకలను అందిస్తున్న మహానుభావుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో క్రైస్తవులకు దుస్తులు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ పండగల సందర్భంగా పేదలకు దుస్తులు ఇస్తు భోజనాలుపెడుతూ గొప్ప సంస్కృతిని కేసీఆర్ తీసుకొచ్చారని, అన్ని



మతాలను అందరు గౌరవించాలన్నారు. మతంపేరుతో చిచ్చుపెట్టే ప్రయత్నం చేయద్దని, కొన్ని రాజకీయ పార్టీలు గానీ మతాలపేరు మీద రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. భగవంతుని మీద ప్రేమకంటే మత పిచ్చితో రాజకీయాలు చేసేవారిని మూర్ఖులు అంటారన్నారు. సీఎం కేసీఆర్ పండగల సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నారన్నారు. అందరి దేవుళ్ళను అన్నిమతాలను వాళ్ల గౌరవించాలని అన్నారు. పేదలకు కేసీఆర్ ఇచ్చిన కానుకగా భావించి గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం అన్నిపండుగలకు సమాన గౌరవం ఇస్తూ పండుగను పండుగలాగా చేసుకునేందుకు వారికి వివిధ రూపాల్లో కానుకలు వస్త్రాలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం అభివృద్ధికోసం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. క్రైస్తవులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇంటిపన్నులు, నల్లాబిల్లులు చెల్లించాలి

*రఘునాథపల్లి, డిసెంబరు22 ప్రభాతవార్త :* మండలంలోని మాదారం గ్రామంలో ప్రతీ ఒక్కరూ తమ యొక్క ఇంటిపన్ను, నల్లబిల్లులు వందశాతం చెల్లించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ కార్యదర్శి నర్మదా అన్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శి నర్మదా, కారోబార్ రాజేష్‌లు గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి తిరిగి బిల్లులు వసూలు చేయడం జరిగింది. ఈసందర్భంగా కార్యదర్శి నర్మదా మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు 70శాతం బిల్లులు వసూలు చేశామని అన్నారు. మిగతా గ్రామ ప్రజలందరు ఇంటిపనులు, నల్లా బిల్లులుసకాలంలో చెల్లించాలని కోరారు.

# జనగామ వార్త



## పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా: రాజయ్య



*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు22 ప్రభాతవార్త :* స్టేషన్‌ఘన్‌పూర్ మండలం శివునిపల్లి గ్రామానికిచెందిన 50మంది కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కార్యకర్తలు ఎంపీటీసీ గుర్రం రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాలను సర్వతోముఖాభివృద్ది చేస్తున్న వాటికి ఆకర్షితులైన వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారిని హృదయపూర్వకంగా బీఆర్‌ఎస్‌పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని వారిస్థాయి తగ్గకుండా పార్టీలో సముచితస్థానం కల్పించడమే కాకుండా శివునిపల్లి రగామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ది చేస్తానని హామీ ఇచ్చారు. తనను నమ్మి వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌పార్టీలో చేరిన ఏ ఒక్కరిని విస్మరించకఉండా పార్టీలో సముచితస్థానం కల్పిస్తూనే ప్రభుత్వ పథకాల ఎంపికలో సరైన ప్రాధాన్యత కల్పిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, నియోజకవర్గ ఆఫీస్ ఇన్‌చార్జి ఆకులకుమార్, మండలపార్టీ అధ్యక్షులు మాచర్ల గణేష్, పీఏసీఎస్ డైరెక్టర్ తోటసత్యం, గుర్రం శంకర్, గుర్రం రాజు, గుర్రం చిట్టిబాబు, గాదెఅరుణ, గాదెసుజాత, పార్నంది అరుణ పాల్గొన్నారు.

## లయన్ గంగిశెట్టికి డాక్టరేట్ ప్రధానం



*జనగామ టౌన్, డిసెంబరు22 ప్రభాతవార్త :* స్థానిక వైశ్య ప్రముఖుడు లయన్స్ రీజియన్ చైర్మన్ అవోపా జిల్లా అధ్యక్షుడు ప్రముఖ సంఘ సేవకుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ చేపట్టిన వివిధ స్వచ్ఛంద సంస్థలు చేపట్టే సేవ కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను ముఖ్యంగా నేత్రాల సేకరణలో చేసిన విశిష్ట సేవలను గుర్తించి డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. హైదరాబాద్‌లోని ఆసియ వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్శిటీ వారు ఆర్‌టీసీ క్రాస్‌రోడ్డులో గల సిటికలనచర్ వేదుక హాల్‌లో నర్వహించిన సమావేశంలో శ్రీశ్రీశ్రీ కవిసార్వభౌమ శ్రీనాథ మహర్షి 13వ తరానికి చెందిన కావూరి శ్రీనివాస్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్‌ను గంగిశెట్టి ప్రమోద్‌కుమార్‌కు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ప్రమోద్‌కుమార్‌ను వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అభిమానులు, స్నేహితులు అభినందనలు తెలియచేశారు. అభినందనలు తెలియచేసిన వారిలో లయన్ కృష్ణజీవన్ బజాజ్, పజ్జూరి గోపయ్య, కాసం అంజయ్య, ఉప్పలయ్య, చిదురాల బాబు, బెజుగం భిక్షపతి తదితరులు ఉన్నారు.

## వితంతువులకు చీరల పంపిణీ

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు22 ప్రభాతవార్త :* స్టేషన్‌ఘన్‌పూర్ చర్చిలో కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ ఆధ్వర్యంలో గురువారం వితంతువులకు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. హిందూ, ముస్లిం, క్రైస్తవులు అందరు సమానం అని కులమత బేధం లేకుండా అందరు ఒక్కటే అని ప్రతీ ఒక్కరిని గౌరవించడం జరిగిందన్నారు. అలాగే అన్ని కులాలను, మతాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదన్నారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్ జోసెఫ్, వెంకటేష్, లలిత, మౌనిక, మానస, ఎల్లమ్మ, ఉపేంద్ర, అన్నపూర్ణ, యాదమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్‌ను సన్మానించిన భూనిర్వాసితులు



**మల్హార్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఆర్‌అండ్‌ఆర్ సునరావాస స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను గురువారం తాడిచర్ల కాపురం భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి పూల బోకేలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పన్నెండు ఏండ్లుగా ఎదురు చూస్తున్న డేంజర్ జోన్ గృమల సేకరణకు ఈనెల 14న ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు భూపాలపల్లి ఆర్‌డిఓ శ్రీనివాస్‌కు అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల కమిటీ ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, పిఏసిఎస్ ఇంచార్జ్ చైర్మన్ ప్రకాష్ రావు, ఇందారపు చంద్రయ్య, అర్ని సత్యనారయాణ, రావర్ల ఆంజనేయులు, ఇందారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాధితునికి ఎల్‌ఓసి అందజేత




**మల్హార్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన కదారి దుర్గయ్య ఆనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు తెలుపగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి సహాయనిధి నండి రూ.1లక్ష ఎల్‌ఓసిని మంజూరు చేపించారు. కాగా శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకుడు నాగరాజు గురువారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు.

## గురుకులంలో ఘనంగా గణిత దినోత్సవం



**కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కలశాలలో గణిత ఘనపాటి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గనిత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ కృషిని కొనియాడారు. వారి గణిత ఆవిష్కరణలు భారత జాతికి ఎంతో గర్వ కారణం అని స్మరించుకున్నారు. కళశాలలోని గణిత అధ్యాపకుల సేవలను, వారితో అనుబంధాన్ని విద్యార్థులు గర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండేటి రాకేష్, పి.కృష్ణమాచారి, ఎస్.రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడుతూ పాడుతూ గణితం అభ్యసించవచ్చు

**-కస్తూరిభా కాటారం ఎస్ఓ చల్ల సునీత**



**కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఆడుతూ పాడుతూ చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు గణితం అభ్యసించవచ్చని కాటారం కస్తూరిభా గురుకుల విద్యాలయం ప్రత్యేక అధికారిని చల్ల సునీత అన్నారు. గురువారం గణిత దినోత్సవం, రామానుజన్ జయంతి సందర్భంగా కస్తూరిభా గురుకులంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఎస్ఓ సునీత నివాళులర్పించారు. చల్ల సునీత రచించిన రంగురంగుల గణితం అనే పాటను ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం శిరీష బృందం ఆలపించారు. ఎక్కాలపై కామెడీ స్కిట్‌ను ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థినీలు ప్రదర్శించారు. అలాగే 10వ తరగతి విదాయర్థినీలు జ్యోతిక బృందం ఫార్ములాస్ స్కిట్‌ను ప్రదర్శించారు. గుణకారం పాట మరియు వారసులం అనే పాటను దీపిక బృందం ఆలపించారు. బాగహారం పాటకి 8వ తరగతి విద్యార్థినీలు నృత్యం చేశారు. 1729రామానుజన్ నంబర్ రూపంలో పిఈటీ విద్యార్థులను కూర్చోబెట్టారు. కూరగాయాలతో మ్యాథ్స్ డే అని విద్యార్థినీలు అందంగా ఆలంభించారు. గణిత ఎగ్జిబిట్స్‌ని అన్ని తరగతుల విద్యార్థినీలు ప్రదర్శించారు. 9వ తరగతి విద్యారనఇథనీ కీర్తన ఉపన్యాసం అందరినీ అలరించింది. విద్యార్థినీలు ఆడుతూ. పాడుతూ ఆలపించిన పాటలు, ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారిణీ చల్ల సునీతతో పాటు గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జ్యోత్స్న, శ్రీలత, ఉపాధ్యాయినీలు సరిత, విజయ, నలిని, సద్మ, శ్రీలత, రాజమణీ, లక్ష్మీ, సహన, దేవేంద్ర, శ్రీమాతా, శోభారాణీ, నవ్య, పిఈటీ ఏఎన్ఎంలతో పాటు విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మోసపోకుండా వినియోగదారులను చైతన్య పర్చాలి

**-వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా జరపాలని వినతి**



**భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

రేపు నిర్వహించే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గడ్డం సృజన, జిల్లా ప్రధాన కార్యదర్శి కాటారపు రాకేష్ గౌడ్ గురువారం డిఎస్ఓ యండి వాజిద్‌ని వారి ఛాంబర్‌లో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా డిఎంఅండ్‌హెచ్ఓ ధనసరి శ్రీరామ్‌ని మార్యద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఫోరం బాధ్యులు మాట్లాడుతూ..ప్రస్తుత మార్కెట్ లోకి అనేక రకాలైన నకిలీలు, కల్తీలు, మోసపూరిత ప్రకటనలు, ఈకామర్స్ వంటి మరెన్నో విషయాలపై వినియోగ దారులను చైతన్య పర్చాల్సిన అసవరం ఎంతైన ఉందని, వినియోగదారులు మోసపోకుండా జాగ్రత్త పడాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. వినియోగదారుల సమస్యలను వినియోగదారుల కమీషన్‌లు సమర్థవంతంగా పరిష్కరిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్న ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, స్వచ్ఛంధ సంస్థలు, వ్యాపార సంస్థలు రేపు జరుగనున్న జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకల్లో పాల్గొని వజియవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా సభ్యుడు గట్టు రాకేష్, టేకుమట్ల, చిట్యాల మండలాల అధ్యక్షులు బొండ్ల రమేష్, చల్ల రాజు, ఉపాధ్యక్షులు మూడికే ఉదయ్ కిరణ్, ప్రధాన కార్యదర్శి కారాపాకల దేవేందర్ పాల్గొన్నారు.

# గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

**-బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**

**-కాటారంలో ఘనంగా కాకా వర్ధంతి వేడుకలు**



**కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో గురువారం బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) తొమ్మిదవ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి మాటాడుతూ..కాకా వెంకటస్వామి ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని ఆయన ఆశయాలు నేటి నాయకులకు మార్గదర్శకమని, ఆయన వ్యక్తిత్వం నేటి యువతకు ఒక దిక్సూచి అన్నారు. ఈకార్య క్రమంలో నాయకుడు కొండ రాజ మల్లు, జాడీ లక్ష్మణ్, బండం మల్లారెడ్డి, జిల్లాల శ్రీశైలం, కొలుగూరి రవీందర్, వెంకట్‌రెడ్డి, వేముల లింగయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

# రైతుబంధు యాసంగి నమోదు ప్రారంభం

**కాటారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

రైతుబంధు 2022-23 సంవత్సరం యాసంగిగి సంబంధించిన నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత రైతులు వేదిక/ఏఈఓలను సంప్రదించాలని కోరారు. కొత్తగా రిజిస్ట్రేషన్ ద్వారా భూములు(వ్యవసాయ) కొనుగోలు చేసిన రైతులు ఎవరైన ఇతర కారణాల రీత్యా బ్యాంకు ఖాతాను మార్చుకోవాల్సి రైతులు గతంలో పట్టదారు పాసుపుస్తకం కలిగి, రైతు బంధు పొందుతూ అట్టి శివారులో మరల భూమిని కొనుగోలు చేసిన వారు, అదే శివారు అదే పట్టాదారు పాసుపుస్తకంలో భూమి నమోదు అవుతుందన్నారు. కావున మరల అట్టి రైతులు కార్యాలయంను సంప్రదించాల్సిన అవసరం లేదన్నారు. రైతుబంధు కోసం పట్టదారు పాసు పుస్తకం/ రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వబడిన పత్రం జిరాక్స్ ప్రతి, బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్స్ కార్డ్ జిరాక్స్, అప్లికేషన్ ఫారంను అందజేయాలని వారు తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో అంబులెన్స్ ప్రారంభం

**భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో గవర్నర్ పంపిణీ చేసిన అంబులెన్స్‌ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, అదనపు కలెక్టర్ దివాకర ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సభ్యులు కుసుమ కృష్ణమోహన్, డాక్టర్‌లు కిరణ్, ప్రవీణ్ కుమార్, నవీన్, హరీష్ రెడ్డి, సాంభమూర్తి, జనార్ధన్, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, శంకర మూర్తి, రాజిరెడ్డి, పంతంగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేదల భూనివాస సమస్యలను పరిష్కరించాలి

**- వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్**

**భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని సిఆర్ నగర్, బాంబులగడ్డ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 500కుటుంబాలు గత 30సంవత్సరాల నుండి నివసిస్తున్నారని, వారి దగ్గరికి కొంతమంది చోటమోట నాయకులు వారిని బెదిరించి వారి ఇండ్లను ఖాళీ చేయాలని, ఇంటి స్థలాలు వారి పేరు మీద లేవని భయాభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కాగా భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆధ్వర్యంలో మద్ధతు తెలియజేశారు. ఎమ్మెల్యే గండ్ర స్పందించి పేద ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో సిఆర్ నగర బాధితుల సంఘం అధ్యక్షుడు శ్యామ్ రమణాచారి, శ్రీనివాస్ ,సంపత్, నవీన్, కుమార్, స్వామి, రాజేందర్, రమణ, సర్వతం, నవీన్, తిరుపతి, సురేందర్, రమేష్, రాజ్ కుమార్, మహేందర్, ప్రమీల, లక్ష్మీ పాల్గొన్నారు.



# డాక్టర్ శ్రీనివాసరావును వెంటనే సస్పెండ్ చేయాలి

**జనగామ టౌన్, డిసెంబరు22 ప్రభాతవార్త :**

ఏసుక్రీస్తు వల్లనే కరోనా మహమ్మారి అంతమైందని.. వైద్యులు, మందులు ఇతర మెడిసిన్ వల్ల కరోనా అంతం కాలేదని కేవలం ఏసుక్రీస్తు వల్లనే కరోనా మహమ్మారి తగ్గుముఖం పట్టిందని తెలంగాణ హెల్త్‌డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడడాన్ని విశ్వహిందూ పరిషత్‌జనగామ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఏసుక్రీస్తు వల్లనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని ఆయన మాట్లాడడం ముమ్మాటికి తగదని విశ్వహిందూపరిషత్ హెచ్చరిస్తుంది. ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్నవ్యక్తి మతాలను ప్రేరేపించే విధంగా కిందిస్థాయిలో మాట్లాడటం తగదని తీవ్రంగా హెచ్చరిస్తుంది. శ్రీనివాసరావు మాటలను తప్పుపడుతూ విశ్వహిందూ పరిషత్‌జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓ ప్రకటన విడుదల చేశారు. క్రిస్మస్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటుచేసిన సమావేశంలో తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందుత్వాన్ని, వైద్యవిధానాన్ని, సైన్స్‌ను, శాస్త్రవేత్తలను కించపరిచే స్థాయిలో మాట్లాడడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఒక ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి మతాల మధ్య చిచ్చుపెట్టే వ్యాఖ్యలు చేయడం నేరం కాదా అని వారు ప్రశ్నించారు. ఆయనపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే హైకోర్టులో ఆయనపై కేసువేసి సస్పెండ్‌చేసే దాకా పోరాడుతామని హెచ్చరించారు. సమావేశంలో మంచాల రవీందర్, బచ్చు బాలనారాయణ, గుజ్జుల కుమారస్వామి, గునిగంటి రామకృష్ణ, కైరిక విక్రమ్, రంగనరసింహారావు, చెన్నోజు శ్రవన్, పొత్కనూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం కార్యాలయం ప్రారంభం



**భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

భూపాలపల్లి పురసాలక సంఘం కార్యాలయం మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఛైర్‌ఫర్సన్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, అభిప్రయాలు, తీర్మాణాలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ వెంకటరాణి, వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి..



**భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి ఏఐఎస్‌ఎఫ్ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్ కుమార్, నాయకులు గుండారపు స్వాయి, ఉప్పుల సాయి, సాయి వర్ధన్, కొత్తపల్లి గణేష్, రమేష్, పవన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ భవనం ఏర్పాటు చేయాలి..



**భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

యాదవ సంం నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. యాదవ సంఘ స్థలంలో భవన నిర్మాణం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈకార్యక్రమంలో ముకల సంపత్ కుమార్, అప్పం కిషన్ యాదవ్, పెంట సదానందం యాదవ్ కుమార్ యాదవ్, పుట్ట రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి అండగా ఉంటాం

**ప్రధాన కార్యదర్శి ఎండి అజీముద్దిన్**



**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 22:**

భవన నిర్మాణ కార్మికులకు వారి కుటుంబాలకు ఎల్లవేలలా బిఎన్అర్‌కెఎస్ సంఘం అండగా ఉంటు కాపాడుకుంటుందని చనిపోయిని కార్మికులకు కుటుంబాలకు ఉద్దేశించి హన్మకొండ జిల్లా భవన నిర్మాణ రంగాల కార్మికు సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు బొంకూరి అయిలయ్య అన్నారు. వివారాల్లోకి వెళ్లతే గురువారం రోజున భవన నిర్మాణ కార్మికుడు ఎల్కుతుర్తి గ్రామానికి చెందిన శనిగరం మహేందర్ ఆ నారోగ్య కారణంగా మరణించారని. ఈ సందర్భంగా వారి స్వగ్రామం లో బొంకూరి అయిలయ్య అధ్వర్యంలో పలువురు జిల్లా కార్మిక నాయకులు కలిసి బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చి అతని కుటుంబానికి అన్నా విధాల అండగా ఉంటమన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీముద్దిన్, ప్రచార కార్మదర్శులు జేరిపోతుల బిక్షపతి తాటికాయల శంకర్ కార్యదర్శి ఎల్లబోయిన రమేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాలీ బోల్తా పలువురు కి గాయాలు



**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 22:**

కొత్తపల్లి గ్రామ శివారులో ప్రధాన రహదారి కల్వర్టులో ట్రాలీ బోల్తా పడి పలువురికి గాయాలయ్యాయి అని స్దానిక ఎస్సై తెలిపారు. స్దానిక ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం గురువారం తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా చెందిన చల్ల నాగేశ్వరరావు అతని కుటుంబ సభ్యులు సెంట్రింగ్ పనుల నిమిత్తమై భద్రాచలం నుండి సిద్దిపేట వైపు వెళ్తున్న ట్రాలీ అదుపుతప్పి కల్వర్టులో బోల్తా పడడంతో పలువురికి తీవ్ర గాయాలు కావడంతో సిఐ శ్రీనివాస్ స్దానిక ఎస్సై ప్రవీణ్ పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వెంకన్న తదితరులు అప్రమత్తమై జెసిబి తో వాహనాలను తొలగించి గ్యాస్ కట్టర్ ఉపయోగాంచి ప్రమాదం గురి అయిన క్షతగాత్రులను వాహనం నుండి తొలగించి 108 వాహనంతో ప్రైవేట్ వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కొత్తపల్లి గ్రామస్తులు సహకరించారు.

# రాష్ట్రంలో పండుగలకు ప్రాధాన్యతనిస్తున్న సీఎం కేసీఆర్

## - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

**మహబూబాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** పోరాడి సాధించుకున్న స్వ రాష్ట్రంలో సిఎం కేసీఆర్ మతాల కతీతంగా పండుగలకు అధిక ప్రాధాన్య తనిస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న క్రిస్మస్ దుస్తుల పంపిణీ, ప్రేమ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పేదలందరికీ బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పవిత్ర రంజాన్ పండుగకు ముస్లీం మైనార్టీలు, దసరా పండుగకు రెక్కాడితే డొక్కాడే పరిస్థితులలో ఉన్న పేదలను ఆదుకోవడం జరుగుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, మహేందర్, రాజ్‌కుమార్, రాజు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ప్రతి శాస్త్రానికి వెన్నుముక గణితమని అన్ని భౌతిక పరిశోధనలకు తప్పనిసరిగా పరికరం గణితమని ఆటలాడుకునే చిన్న పిల్లవాడి నుండి అంతరిక్ష శాస్త్రజ్ఞుడి వరకు గణితాన్ని ఉపయోగిం చుకోకుండా ఉండలేరని ప్రభుత్వోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్లెం వెంకట్‌రెడ్డి అన్నా రు. గురువారం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరిం చుకొని మండలంలోని



అమనగల్ ప్రభుత్వోన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడు కలను సందర్భంగా వారం రోజుల నుండి గణిత, అసెంబ్లీ గుర్తులను వేయడం, రామా నుజన్ జీవిత చరిత్రపై వ్యాసరచన, మీలో రామానుజన్ ఎవరు అనే అంశంపై క్విజ్, గణిత సూత్రీకరణ, గణిత రంగోలి వంటి పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొ ందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తండ సదానందం, బి. రమేష్, బాలాజి, యుగంధర్, సత్య శంకర్, శ్రీనివాస్, రామాచారి, అరుణ, ఎండి షమీం, హైమా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**కంబాలపల్లిలో**

మండలంలోని కంబాలపల్లి గ్రామ ప్రభుత్వో న్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహు మతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, నరేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సతీష్ రెడ్డి, విష్ణువర్ధన్, వెంకట్రామ్ నర్సయ్య, గురునాద ్రావు, ఉప్పలయ్య, శ్రీనివాస్, సంజీవ, శోభా రాణి, తిరుపతి, శ్రీధర్, పాల్గొన్నారు.

# కార్డెన్ సెర్చ్‌లో పట్టుబడ్డ మద్యం, ద్విచక్ర వాహనాలు

## - డిఎస్పీ పంతాటి సదయ్య

**మహబూబాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** సరైన ధృవపత్రాలు లేని ద్విచక్ర వాహనాలు, నిల్వ ఉంచిన మద్యం సీసాలను డిఎస్పీ పంతాటి సదయ్య స్వాధీనం చేసుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలోని సిగ్నల్ కాలనీలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు వ్యసనాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ఇళ్ళలో అక్రమంగా మద్యం సీసాలు నిల్వ ఉంచిన, సరైన ధృవపత్రాలు లేకుండా వాహనాలను నడిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ప్రజల రక్షణ కోసం శివారు కాలనీలో నేరప్రవృత్తి గల అపరిచిత వ్యక్తుల సంచారాలను నిరోధించేందుకు అవగాహన కల్పించేందుకు కార్డెన్ సెర్చ్ నిర్వహించామన్నారు. ప్రజలంతా కలిసికట్టుగా కాలనీ అభివృద్ధి చేసుకోవాలని, తమ కాలనీలో జరిగే అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడకుండా ఉండేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ



కార్యక్రమంలో సిఐలు సతీష్ చౌదరి, బాలాజి, ఎస్సైలు దీపికా రెడ్డి, రవికుమార్, అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న మృతి పార్టీకి తీరని లోటు

## - అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న



**మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ఈ నెల 16న ప్రమాద వశాత్తు పాము కాటుతో మృతి చెందిన పెనక వెంకన్న మృతి సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీకి తీరని లోటని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నా రు. గురువారం జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవనంలో సంతాప సభ నిర్వహించి వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉద్యమంలో పెనక వెంకన్న త్యాగం మరువలేనిదని, చిన్ననాటి నుండి విప్లవోద్యమాలకు ఆసక్తుడై కృషి చేసి గూడూరు మండలం అప్పరాజుపల్లి ఎంపీటీసిగా గెలుపొంది సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె బాబన్న, సామ పాపయ్య, లక్ష్మయ్య, రజిత, కవిత, యాకాంబ్రం, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను గడువులోగా పూర్తి చేయాలి

## - రాష్ట్ర ప్రత్యేక ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయాదేవి



**మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రత్యేక ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయాదేవి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ప్రత్యేక ఓటర్ల జాబితా అధికారి జిల్లా కలెక్టర్ కె. శశాంకతో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శశాంక వివరిస్తూ జిల్లాలోని రెండు నియోజక వర్గాలైన మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలలో ప్రత్యేక ధరఖాస్తులను పరిశీలించి ఈనెల 26 లోపు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో రమేష్, తహశీల్ధార్లు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# నెంబరు లేకుండా వాహనం నడిపితే చీటింగ్ కేసు



**మహబూబాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** రిజిస్ట్రేషన్ నెంబరు లేకుండా వాహనం నడిపితే చీటింగ్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ తెలిపారు. గురు వారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ట్రాఫిక్ నియంత్రణ, నిబంధనలను అతిక్రమించే వాహన దారులను కట్టడి చేయడంతో పాటు చోరీ వాహ నాలను గుర్తించడం జరుగుతుందన్నారు. జిల్లా పరిధిలో జనవరి 1 2023 నుండి నెంబరు లేకుండా వాహనం నడిపే వాహనదారులపై కేసు నమోదు చేస్తామని, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనంపై రిజిస్ట్రేషన్ ఫ్యాన్సీ నెంబరు ఉద్దేశ్యపూర్వకంగా స్టిక్కర్లు వేసుకొని నెంబరు ప్లేటు కనిపించకుండా తిరుగుతున్నారని అలాంటి వారిపై కేసు నమోదు చేస్తామన్నారు.

# పుట్టుకతోనే దివ్యాంగురాలు

## - ప్రభుత్వం అందించే సౌకర్యాలు నిల్

## - మూడు గిరకల బండి కోసం ఏళ్ల తరబడి తిరుగుతున్నా ఫలితం లేదు



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మేము వికలాంగులుగా జన్మించడమే చేసిన పాపమా అని ప్రభుత్వ సహాయం కోసం ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరిగే అనేకమంది దివ్యాంగులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇలాంటి సంఘటనే గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని మరిపెడ మండలం, ఎల్లంపేట గ్రామ శివారు మంచ్యాతండకు చెందిన అజ్మీరా బోడికి పూర్తిగా పుట్టుకతోనే రెండు కాళ్లు పోలియో కారణంగా పనిచేయకపోవటం వలన ఎటూ వెళ్లలేకపోతున్నానని, తన అవసరాల కోసం ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే మూడు గిరకల బండి కోసం సంవత్సరాల కొద్దీ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఏదో ఒక కారణం చెప్పి పంపిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్‌ను కలిసి నా బాధను విన్నవించుకోవడం కోసం కలెక్టరేట్‌కు రావడం జరిగిందని తెలిపారు. అధికారులు నా పరిస్థితిని అర్థం చేసుకొని నాకు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే మూడు గిరకల బండిని ఇప్పించగలరని కోరారు.

# క్రైస్తవులకు క్రిస్మస్ కానుక



**కురవి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో చర్చిలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అందచేసిన క్రిస్మస్ కానుకగా ఎంపీపి గుగులోతు పద్మావతి రవినాయక్ దుస్తులను పంపిణీ చేశారు. గురువారం మండల కేంద్రంలో క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తాయన్నారు. క్షమాగుణం, శాంతి, కరుణ, సహనం, ప్రేమతో జీవించిన క్రీస్తు జీవనగమనం నేటికీ అందరికీ ఆచరణీయమన్నారు. తెలంగాణ వచ్చాక ప్రతి పండుగను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మతాలకతీతంగా పండుగలను జరిపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి, డిప్యూటీ తహశీల్ధారు రఫి, పాస్టర్లు, క్రైస్తవ మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఇంజనీరింగ్ శాఖ అధికారులు పనులను సకాలంలో పూర్తి చేయాలి

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం, ప్రభాతవార్త : మారుమూల గిరిజన గ్రామాలలో ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కొరకు ఇంజనీరింగ్ ద్వారా చేపడుతున్న వివిధ రకాల పథకాలు, పనులు సకాలంలో పూర్తిచేసి గిరిజనులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంజనీరింగ్ అధికారులతో వారు చేపడుతున్న పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గిరిజన గ్రామాలలో నిర్మాణం చేపట్టిన సబ్ సెంటర్లు పూర్తి అయిన వెంటనే సంబంధిత వైద్యాధికారులకు అప్పగించాలని, అలాగే నిర్మాణం జరుగుతున్న సబ్ సెంటర్‌లను జనవరి మాసంలో పూర్తయ్యే విధంగా సంబంధిత



డీఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నిర్మాణానికి సంబంధించిన పనులలో అజాగ్రత్త ప్రదర్శించకూడదని, భవనాలు చాలా పటిష్టంగా ఉండేలా చూసి సబ్ సెంటర్‌లలో అన్ని రకాల సౌకర్యాలు సమకూరే విధంగా గదులు నిర్మించాలని ఆయన అన్నారు. అలాగే గిరిజనుల సౌకర్యార్థం వైరాలో నిర్మిస్తున్న గిరిజనభవనం పనులు చాలా వరకు పూర్తయ్యే దశకు వచ్చినందున మిగిలిన పని ఏమైనా ఉంటే జనవరి మాసం వరకు పూర్తి చేయాలని, అందుకు పనులు త్వరగా జరిగేటట్లు చూడాలని అన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని గిరిజనులు ఏ మాత్రం ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని పనులు సక్రమంగా జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, భద్రాచలం డీఈ హరీష్‌కుమార్, అశ్వారావుపేట డీఈ రామిరెడ్డి, సుదిమళ్ళ డీఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి

నెల్లికుదురు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మండల కార్యదర్శి బాణాల యాకయ్యతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్య, వైద్యం, ప్రభుత్వ రంగాల్లోనే ఉండాలని అదే విధంగా ఇల్లులేని నిరుపేదలకు, ఇంటి స్థలాలు మంజూరి చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కేంద్రరాష్ట్రప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నెల 29న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏర్పుల యాకయ్య, మయ్య వెంకన్న, బిక్షపతి, గార ఉపేందర్, పెరుమాండ్ల సంపత్, సత్తయ్య, యాసం వెంకన్న, కారం రవి తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాల తర్వాత స్వగ్రామానికి వీణవాణి కవలలు

దంతాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పుట్టుకతోనే వీణవాణిలు జంటగా జన్మించడంతో ఆరు నెలల పిల్లలుగా ఉన్నప్పుడే అప్పటి ప్రభుత్వం వీణవాణిలను వేర్వేరు చేయడం కోసం పలుమార్లు ఆపరేషన్లు చేయడానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు. అప్పటి నుండి హైదరాబాద్‌లోనే ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ వసతి గృహంలో ఉంటూ విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే గురువారం వీణవాణిలు 18 సం॥ల తర్వాత మండలంలోని స్వగ్రామమైన బీరిశెట్టిగూడెంకు వెళ్లాస్తామని చెప్పటంతో వెంటనే సంబంధిత అధికారులు తీసుకురాగా తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులకు పట్టలేనంత ఆనందం నెలకొంది. ఆరు నెలలుగా ఉన్నప్పుడు ఆపరేషన్ కోసం వెళ్లిన వీణవాణిలు ఇన్ని సంవత్సరాలకు రావడంతో వారిని చూడడం కోసం గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు తరలివచ్చారు. దీంతో గ్రామమంతా సందడిగా మారింది. ఈ సందర్భంగా వీణవాణిలు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలకు మా గ్రామానికి రావడం సంతోషంగా ఉందని అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను చూడడం కోసం రావడం జరిగిందని తెలిపారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

సారపాక, ప్రభాతవార్త : మండల పరిధిలోని సారపాకలో గల బ్రిలియంట్ హై స్కూల్ అండ్ జూనియర్ కళాశాలనందు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణితంలో అభివృద్ధి దశలు అనే అంశంపై 8,9,10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 4,5,6 తరగతుల విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ చిత్రంపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థులు గణితముకు సంబంధించిన ప్రాజెక్టు నమూనాలను తయారు చేసి వారి యొక్క ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ .. అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత



శిఖరాలపై ఎగురవేసిన 20వ శతాబ్దపు ప్రపంచ మేధావులలో ఒకరైన శ్రీనివాసర రామానుజన్ జన్మదిన పురస్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మిస్ట్రెస్ స్వర్ణకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణిత అధ్యాపకుడు ముకుంధంకు ఘనసన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేషనల్ గణిత దినోత్సవాన్ని ప్రిన్సిపల్ జీ.చీన్యా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీన్యా మాట్లాడుతూ .. ప్రతి విద్యార్థికి గణితం అంటే చాలా భయం ఉందని, గణితం కష్టమని భయపడుతున్నారని, గణితంను అర్థం చేసుకుంటే అన్ని సబ్జెక్టుల కన్నా సులభమైనదని, శ్రీనివాస రామానుజన్ మన దేశ ఖ్యాతిని పెంచారని, ప్రతి పోటీ పరీక్షల్లో గణితం యొక్క పాత్ర ఉంటుందని, ప్రతి ఒక్కరు గణితాన్ని అభ్యసించాలని అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థుల మ్యాథమెటిక్స్ అధ్యాపకులు కొండా ముకుందంని ఘనంగా సన్మానించారు. తెలుగు అధ్యాపకులు సీ.హెచ్. నాగేశ్వరరావు, అధ్యాపకులు ఏజీఎం వోడీ శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్.పీవో జీ.శ్రీనివాస్, సుమన్ కుమార్, ముకుందం, నరేష్, శివ, జరీనా, శ్రీను, రేష్మా, నాన్ టీచింగ్ స్టాఫ్ ఆదిలక్ష్మి, ఉమాలక్ష్మి, లక్ష్మయ్య ,గోర్కి, మున్ని, హస్సేన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

### -బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీష్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : రాష్ట్రంలోని ఉపాధి హామీ పనులపైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ దుష్ప్రచారానికి వ్యతిరేకంగా శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మంత్రి కేటిఆర్ పిలుపునిచ్చారని, కావున జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం ఉంటుందని స్థానిక బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ అన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాలు ప్రజలు ఈ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారని, కావున బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, మండల కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గ్రామకమిటీ అధ్యక్షులు, సభ్యులు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల నిమిత్తం రూ.50వేలు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరుగు శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల సందర్భంగా నిర్వహించే పూజా కార్యక్రమాల నిమిత్తం యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా భద్రాచలం శాఖ మేనేజర్ బి.పృథ్వీరాజ్ రూ.50వేల చెక్కును దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీకు అందజేశారు. దేవస్థాన సీసీ అనిల్, బ్యాంకు సిబ్బంది అరుణ్‌కుమార్, రామాచారి పాల్గొన్నారు.

## లంబాడీ అభ్యర్థులు ఉన్న పార్టీలను తరిమికొడదాం -ఏపీఎస్‌పీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : వచ్చే ఎన్నికలు లంబాడీ అభ్యర్థులు పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలను తరిమికొట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాండ్ర హేమసుందర్ ఆదివాసీలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు మల్లుదొర అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ అభ్యర్థులను పక్కన పెట్టి లంబాడీలను అభ్యర్థులుగా ఎన్నికలలో కొన్ని పార్టీలు పెద్దపీట వేయడాన్ని ఆయన ఖండించారు. దొడ్డిదారిలో ఎస్టీ జాబితాలో చేరి ఆదివాసీ ఫలాలను దోచుకుంటున్న లంబాడీలకు ఏజెన్సీలో బలవరచవద్దని ఆయన ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కుర్సం రవి, సోయం వినోద్, గట్టుపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# యోగాభ్యాసం ద్వారా విశ్వమయ ప్రాణశక్తి

**ఆశ్రమోన్నత పాఠశాలలో యోగా శిక్షణ**

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



ఆరోగ్య పరిరక్షణకు యోగా చక్కటి మార్గమని ప్రతి ఒక్కరు భావిస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థి దశ నుండే దానిని పరిచయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. విద్యాసంస్థలకు సంబంధించి ఆయా యాజమాన్యాల ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇప్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గిరిజన సంక్షేమశాఖ విద్యాసంస్థల్లో కూడా యోగాను పరిచయం చేసే దిశగా ఐటిడిఎ కూడా దృష్టి సారించింది. ఈమేరకు మండలంలోని సీతానాగారం గ్రామంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో కూడా ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు యోగాభ్యాసం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఒక యోగా గురువు ఆధ్వర్యంలో పాఠశాలలో యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యోగ గురువు యోగి రాంబాబు మాట్లాడుతూ నిత్యం యోగ సాధన చేయడం ద్వారా మనిషిని ఉన్న స్థితి నుండి అతు ్యన్నత స్థితికి చేరుస్తుందన్నారు. యోగాసనాలనేవి ఆరోగ్యానికి, ఆయుష్షుకి శాసనాలని, యోగశాస్త్ర పితామహుడు పతంజలి రుషి, ధ్యాన శాస్త్రానికి ఆద్యుడైన గౌతమబుద్ధుడు బోధించిన సూత్రాల ఆధారంగా యోగ, ధ్యాన సాధన జరుగుతున్నదని అన్నారు. ప్రధానంగా యోగ సాధన ద్వారా ప్రతి విద్యార్థికి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, చురుకుదనం, ఉత్సా హం, బుద్ధికుశలత, వాక్శుద్ధి పెరుగుతుందని, విశ్వమయ ప్రాణశక్తి లభ్యమవుతుందని అన్నారు. ఆశ్రమోన్నతపాఠశాల హెచ్ఎం గాంగునాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా గురువు ద్వారా తమ పాఠశాల విద్యారు ్థలతో పాటు ఉపాధ్యాయులు కూడా యోగాభ్యాసం చేస్తున్నారని, వచ్చే వార్షిక పరీక్షలలో ఉత ్తమ ఫలితాలు సాధించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఐటిడిఎ ద్వారా ఈ అవకాశం లభించడం హర్షణీయమన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## లైన్‌తండాకు కొత్త రేషన్‌షాపు

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలోని లైన్‌తండా గ్రామపంచాయతికి కొత్త రేషన్ దుకాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. ఆ ప్రాంతవాసులు మన ఊరు-మన ఎమ్మెల్యే కార్యక్రమంతో పాటు పలు సందర్భాల్లో తమకు రేషన్ దుకాణాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని చేసిన విజ్ఞప్తుల మేరకు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టారని, అక్కడ రేషన్ దుకాణం ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జనవరి మాసంలో నూతన ప్రభుత్వ రేషన్ దుకాణాన్ని లైన్‌తండాలో ప్రారంభించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు.

## విక్రం మృతి పేదవర్గాలకు తీరని లోటు

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*



సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్‌ఈస్ట్ తెలంగాణ రీజనల్ కమిటి సభ్యుడు విక్రం అకాల మరణం ఈ ప్రాంత పేద వర్గాలకు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన విక్రం సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలకు పోడు భూములను సాధించి పెట్టడంలో విక్రం ముఖ్య భూమికను పోషించారని, పెత్తందార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడంలో, అటవీశాఖ వారి దౌర్జన్యాలను ప్రతిఘటించడంలో ముందు వరసలో నిలిచారని అన్నారు. విక్రం ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించినపుడే ఆయనకు నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగత్‌రెడ్డి, శ్రీను, ఉపేంద్రచారి, జనార్ధన్, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ సర్వేను పరిశీలించిన అధికారులు

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలో కుష్టువ్యాధి బాధితులను గుర్తించేందుకు చేపట్టిన సర్వే గురువారం నాటితో ముగుస్తున్న క్రమంలో సంబంధిత జిల్లా అధికారులు సర్వే తీరును పరిశీలించారు. లె ప్రసీ జిల్లా కోఆర్డినేటర్ రవీందర్‌రావు, అబ్జర్వర్ క్రాంతికుమార్‌లు గ్రామాలలో పర్యటించి వైద్య సిబ్బంది సేకరించిన సర్వే వివరాలను పునఃపరిశీలన చేసారు. మండలంలోని గూడూరు, తీగలవేణి పిహెచ్‌సిల పరిధిలోని గ్రామాలలో ఈనెల 6 నుండి ఆశ వర్కర్లు ఇంటింటికి తిరిగి అనుమానిత లెప్రసీ లక్షణాలు ఎవరికైనా ఉన్నాయా అని సర్వే చేయడం జరిగిందని హెచ్ఇఓ లోక్యానాయక్ తెలిపారు. కాగా జిల్లా అధికారులు గురువారం ఈ సర్వేను క్రాస్‌చెక్ చేసి పలు సూచనలు జారీ చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సరోజ, సూపర్‌వైజర్ గణేష్, ఎఎన్ఎంలు ప్రమీల, సుజాత పాల్గొన్నారు.



## నేడు గూడూరులో ఎమ్మెల్యే పర్యటన

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈనెల 23న గూడూరులో పర్యటించనున్నట్లు బిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు. పర్యటనలో భాగంగా ఆరోజు ఉదయం తొలుత తహసిల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసి క్రిస్మస్ గిఫ్ట్‌ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని, ఆ తర్వాత మహేశ్వర గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం తెలంగాణ రైతుల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో చేపట్టనున్న ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని, ఈ కార్యక్రమాలకు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో పార్టీ శ్రేణులందరు తరలిరావాలని సురేందర్ కోరారు.

## యాదవమహాసభ యూత్ అధ్యక్షుడి నియామకం

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

తెలంగాణ యాదవ మహాసభ యువజన విభాగం మండలశాఖ అధ్యక్షుడిగా పగడాల కిరణ్‌ను జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గజ్జి యాకయ్య తెలిపారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక చేపట్టారని, ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## ఘనంగా గణిత దినోత్సవం

*గూడూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

గణిత మా ంత్రికుడు శ్రీనివాస రమానుజన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు విద్యాసంస్థలలో జాతీయ గణిత దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. గణితశాస్త్రానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితానికి సంబంధించిన గుర్తులు, ఆకారాలు, ఫార్ములాలు, సమీకరణాలను ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం పొడెం కాంతారావు, సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం గాంగునాయక్‌తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

*గంగారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతంలోని కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించేలా కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర పంచాయతిరాజ్‌శాఖ మంత్రి యెర్రబెల్లి దయాకర్‌రావుకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు ఉమ్మడి వరంగల్‌జిల్లా ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ దేసిడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం హన్మకొండకు తరలివెళ్లి అక్కడి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో మ ంత్రి దయాకర్‌రావును మర్యాద పూర్వకంగా కలిసి తమ ప్రాంత సమస్యల గురించి వివరించారు. మంత్రిని కలిసిన వారిలో కెయుసి డైరెక్టర్ గుండాల మదన్‌కుమార్, బిఆర్ఎస్ గంగారం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇర్ప సూరయ్య, ఇస్లావత్ బాలాజీ, సీనియర్ నాయకుడు రామచంద్రరావు, కోమట్లగూడెం సర్పంచ్ సుగుణలక్ష్మయ్య ఉన్నారు.

## దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల అరెస్టు

*కేసముద్రం, డిసెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలోని ఇంటికన్నె గ్రామంలో వారం రోజుల క్రితం చోరికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ఇంటికన్నె గ్రామానికి చెందిన కొర్రె భద్రమ్మ ఈనెల 17న తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లిందని, ఆ తర్వాత ఇంటికి తిరిగొచ్చిన ఆమె తన ఇంట్లో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని, దీనిపై దరా ్యప్తు ప్రారంభించి అదే గ్రామంలో గురువారం అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని పట్టుకొని ప్రశ్నించగా తామే దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. ఈమేరకు అజ్మీర రవి, బానోతు రవిలను అరెస్టు చేసి వారి నుండి వారు భద్రమ్మ ఇంట్లో దొంగిలించిన 39 తులాల వెండి పట్టా గొలుసులు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. గ్రామాల్లో ్ల చోటు చేసుకుంటున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## ఉప్పరపల్లిలో గణిత దినోత్సవం

*కేసముద్రం. డిసెంబర్ 22, ప్రభాతవార్త*



మండలలోని ఉప్పరపల్లి జెడ్పీహైస్కూల్‌లో గురువారం జాతీయ గణిత దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించుకునే గణిత దినోత్స వం సందర్భంగా గణితశాస్త్రంలో ఆయన చేపట్టిన ప్రయోగాలు, అందించిన మెళుకువలు, సూత్రాలను గుర్తు చేసుకున్నారు. దేశ కీర్తిప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం. విజయసుశీల, ఉపాధ్యాయులు రవీందర్, కోటేశ్వర్లు, ఏకాంబరం, కృష్ణమోహన్, కిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో పుస్తకాలు పంపిణీ

*పాల్వంచ, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:*

పాల్వంచలోని మున్సి పల్ కార్యాలయం పక్కన ఉన్న భవిత కేంద్రంలో 15 మంది దివ్యాంగులకు గురువారం నోట్ పుస్తకాలు, కుర్చీలు, చాపలు, ఫ్యాన్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, చలువాది రాజ్యలక్ష్మీ, ఆరెంజ్‌మెడికల్ శ్రీనివాస్, టీచర్లు లక్ష్మీ, దుర్గ పాల్గొన్నారు.

# జీసీసీ, సొసైటీ మేనేజర్లతో ఐటీడీఏ పీవో సమీక్షా సమావేశం



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో జీసీసీ డివిజనల్ మేనేజర్లు మరియు సొసైటీల మేనేజర్లతో ఐటీడీఏ పీవో అంకిత్ (ఐఏఎస్) గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ (ఐఏఎస్) ఐటీడీఏ ప్రాంతాల వారిగా జీసీసీ పెట్రోల్ పంపుల పనితీరుపై సమీక్షించారు. పెట్రోల్ పంపుల్లో వ్యవసాయం లేదా వాణిజ్య విద్యుత్ సరఫరా, నిర్వహణ, అమ్మకాలు మొదలైన వాటి గురించి చర్చించారు. వ్యాపార ప్రయోజనాల కోసం ఎన్‌పీడీసీఎల్ కి దరఖాస్తు చేసుకోవాలని మేనేజర్‌లను ఆదేశించారు. వ్యవసాయ ప్రయోజనం మరియు బ్యాకప్ ప్రయోజనం కోసం జనరేటర్లను ఉంచడం, ఫ్లెక్సీల ద్వారా ప్రకటనలు చేస్తూ అమ్మకాలు మెరుగుపరుచుకోవడం , యూనీ ఫోల్స్ బిగించడం రోడ్డు పక్కన పంపులపై రాత్రి సమయంలో అలంకరణ చేయడం, సొసైటీల వారిగా జీసీసీ డీఆర్ డిపోల పనితీరు, విక్రయాల కోసం సేకరించే వస్తువులు, డిపోలు తెరిచే సమయాలు తదితర అంశాలపై సమీక్షించారు. అలాగే మొబైల్ యాప్‌ల ద్వారా సేల్స్‌మెన్ హాజరుపై రోజువారి మానిటర్, డిపో తెరవడంలో సమయపాలన పాటించాలని ఆదేశించారు. జీసీసీ వరి సేకరణ కేంద్రాల కేటాయింపు మరియు తెరవడం, ట్యాబ్ ఎంట్రీ వివరాలు, మిల్లులకు వరిని పంపడం మరియు కేటాయించిన అన్ని కేంద్రాలనఉ తెరవడం మరియు ట్యాబ్ ఎంట్రీలను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయడం, తేమ తనిఖీ చేయడం మొద్దైలన వాటిపై సమీక్షించారు. సీజన్‌లో మొవ్వా పువ్వు, విత్తనం మరియు గిరిజనులకు జీవనోపాధి కల్పించడానికి వారి నుంచి సేకరించేటప్పుడు అన్ని పూలు మరియు విత్తనాలు సేకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం కింద సబ్బు తయారీ యూనిట్ మరియు శానిటరీ నాప్‌కిన్, తయారీ యూనిట్ పనితీరుపై ఆరా తీశారు. మరియు వాటికి తగినంత ముడిసరుకును అందజేస్తూ విక్రయాలను మెరుగుపరచాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో డిఎం ప్రతాప్‌రెడ్డి, మేనేజర్‌లు జె. దేవ్, బి. హరిలాల్, కె.సమ్మయ్య, ఆర్. శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌ఆర్ స్థలంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**- ప్రభుత్వ ఆసుపత్రి, మానేరు వంతెన నిర్మాణం సందర్శన**





**మల్హర్‌రావు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** తాడిచర్ల, కాపురం భూనిర్వాసితులకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మౌళిక వసతుల కల్పనకు చేయనున్న అభివృద్ధి పనులు మూడు నెలల్లో పూర్తి చేసి నిర్వాసితులకు అందజేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం మండలకేంద్రంలోని నిర్వాసితులకు కేటాయించిన ఆర్‌అండ్‌ఆర్ పునరావాస స్థలాన్ని వారు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..143ఇండ్లకు సంబంధించిన మౌళిక సదుపాయాల కల్పన కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. సీసీ రోడ్డు, త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, వాటర్ ట్యాంక్ నిర్మాణం, ప్రార్థన స్థలాల తదితర అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అలాగే త్వరలో మరో 80ఇండ్లకు సైతం పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం తాడిచర్ల ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని సిబ్బందికి క్వార్టర్స్ నిర్మాణంకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించి పలువురు గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం తాడిచర్ల మానేరు నిర్మాణం పనులను పరిశీలించారు. జనవరి మొదటి వారంలోగా అప్రోచ్ రోడ్డు పనులు పూర్తి చేసి రాకపోకలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జెన్‌కో అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో వారి వెంట ఆర్‌డిఓ శ్రీనివాస్, తహశీల్దార్ జివాకర్ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు దండు రమేష్, ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, జెన్‌కో అధికారులు, ఏఎమ్మార్ కంపెనీ ప్రతినిధి మల్లేష్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కళ్లాల వద్దనే కాంటాలు

**- రైతులను నిలువునా ముంచేస్తున్న దళారులు**

**- నియంత్రించే వారే కన్నెత్తి చూడరేందుకు..?**

**- కొనుగోలు కేంద్రం ఉన్న రైతుల ధాన్యం దళారుల పాలు**

**- ధాన్యం కేంద్రాల ఏర్పాటుపై అవగాహన లోపమే కారణమా**

**మహాముత్తారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన వరి ధాన్యం మధ్య దళారుల పాలు అవుతుందనే దానికి మహాముత్తారం మండలం జీలపల్లిలో మధ్య దళారులు కళ్లాల వద్దనే కాంటాలు నిర్వహిస్తుండడం నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలనే సదుద్దేశ్యంతో ఓవక్క ప్రభుత్వ యంత్రాంగం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న అవగాహన లేమితో అమాయక రైతులకు మధ్య దళారులు వలవేసి నిలువున ముంచుతున్నారు. దీన్ని ఆసరా చేసుకుంటున్న మధ్య దళారులకు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది. దీంతో అమాయక రైతుల వద్ద ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి రూ.లక్షల్లో రైతుల సొమ్మును దోచేసుకుంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ఇలాంటి తంతు నడుస్తుంది. ఇంతా జరుగుతున్న కానీ సంబంధిత అధికారులు మధ్య దళారుల వైపు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం. దీంతో ఆయా గ్రామాల రైతులు అధికారులకు అమ్యామ్యాలు ముడుతున్నాయని గ్రామాల్లో జోరుగా చర్చ జరుగడం విశేషం. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులు మోసపోవద్దనే సదుద్దేశ్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రచారం నిర్వహిస్తున్న కానీ దాని అమలుకు నోచుకోవడం లేదనే చెప్పుకోవచ్చు. మారుమూల గ్రామాల్లో మధ్య దళారులు అమాయక రైతులను ఆసరాగా చేసుకొని పంటలు వేసుకునేందుకు పెట్టుబడుల రూపంలో కొంత డబ్బును ఎరవేసి వారిని తమ గుప్పిట్లోకి తీసుకుంటున్నారని, దీంతో ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పంటను సాగు చేసి చివరికి మధ్య దళారులకు అప్పగిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళారులు పెట్టుబడిదారులనే అమాయక రైతులు పెద్దగా చేస్తూ తమ డొక్కలను మాత్రం సాగదీసుకుంటూ కలోగంజో తాగి మిన్నకుండిపోతున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం కళ్లాల వద్ద కాంటాలు నిర్వహిస్తున్నా వారిని, మధ్య దళారులపై కొరడా ఝులిపించి శాఖ పరమైన గట్టి చర్యలు చేపడితేనే అమాయక రైతులకు న్యాయం చేసినట్లువుతుందని మహాముత్తారం మండల రైతాంగం కోరుతుంది.



# సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి**

భూపాలపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త



పోలీసు అధికారులు నేరాల నియంత్రణ, నేరాల ఛేధనలో సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో ఎస్‌పి నేరా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, మహదేవపూర్, ఎస్‌బి సిఐలు రాజిరెడ్డి, పొన్నమనేని రంజిత్ రావు, తెలబోయిన కిరణ్, వెంకట్, రాజేశ్వరరావు, జిల్లా పరిధిలోని ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# మన ఊరు-మన బడి పనులు వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య**



**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్‌లో గురువారం ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపిక చేయబడిన మన ఊరు మన బడి కార్యక్రమంలో మోడల్ పాఠశాల రూపకల్పన కోసం విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖతో అధికారులతో పనుల పురోగతిని తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, ములుగు జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు, ఏటూరునాగారం ఎఫ్. ఎల్ ఇంచార్జ్, విజయ్ సింహ్ రెడ్డి, పెయింటింగ్ కాంట్రాక్టర్ మోహన్ రెడ్డి లకు మోడల్ పాఠశాలల పెయింటింగ్ పై పలు సూచనలు చేశారు. కాంట్రాక్టర్లు అధికారుల ఫోన్ కాల్స్ స్పందించాలని తెలిపారు. పనుల పురోగతిని వాట్సాప్ గ్రూప్ ద్వారా అప్లోడ్ చేస్తున్నారని కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్ 10 జట్ల వివరాలను సమర్పించారు. పెయింట్ పని పురోగతి ఆన్‌లైన్ ద్వారా ఏ రోజుకారోజు అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, పంచాయతీ రాజ్ డి.ఈ రవీందర్, ఈడిఎం దేవేందర్, కాంట్రాక్టర్స్ విజయ్ సింహ్ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# బల్దియా ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రీ-క్రిస్మస్ సంబరాలు

**-కేక్ కట్ చేసిన డిప్యూటీ, అదనపు కమీషనర్లు**



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** యేసు క్రీస్తు బోధనలు సదా ఆచరణీయం అని బల్దియా నగర అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, జోనా శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రీ-క్రిస్మస్ వేడుకల్లో భాగంగా బల్దియా ఉద్యోగులు సిబ్బంది (జేఏసీ) ఆధ్వర్యంలో గురువారం పోచమ్మమైదాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథులుగా అదనపు కమీషనర్ డిప్యూటీ కమీషనర్లు హాజరై కేక్‌కట్‌చేసి ముందస్తు అందరికీ క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దయ క్షమ గుణం కలిగి ఉండాలని, కుటుంబ సభ్యులతో సంతోషంగా క్రిస్మస్ పండగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ తమ విధులను నిర్వహించాలని వారికి సూచించారు. అనంతరం సిబ్బంది ఏర్పాటు చేసిన విందులో ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, సూపరింటెండెంట్ హబీబ్, పాస్టర్ కార్యవర్గ సభ్యులు, మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.